**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:264 | ఆదివారం ఏప్రిల్ 26, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మమత బెంగాల్‌ను..

## మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారు: రాహుల్ గాంధీ



ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటున్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింపజేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం

## భాజపాలోకి రాఘవ్ చడాఢ..

### 10లక్షలు తగ్గిన ఫాలోవర్లు



## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

### రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు

### ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పేజి 2లో ▶

# చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్'

### ఎకనమిక్ టైమ్స్ అవార్డు అందచేత




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముంబై వేదికగా ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు. ప్రముఖ దినపత్రిక 'ఎకనమిక్ టైమ్స్' సీఎం దార్శనికతకు, పాలనా సంస్కరణలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది. పరిశ్రమల స్థాపన, మౌలిక సదుపాయాల కల్పన, సులభతర వాణిజ్యంలో చంద్రబాబు చూపుతున్న చొరవను కొనియాడుతూ ఎకనమిక్ టైమ్స్ ఈ అవార్డును అందించింది. దేశ ఆర్థిక అభివృద్ధిలో ఏపీని కీలక భాగస్వామిగా మలిచినందుకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణం, పేదల సంక్షేమంపై ముఖ్యమంత్రి చేసిన కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, అది ప్రజా రాజధాని అని సీఎం అభివర్ణించారు. మరోసారి అమరావతిని నిర్మించే అవకాశం తనకు దక్కడం తన అదృష్టమని సీఎం వ్యాఖ్యానించారు. నవ్యాంధ్ర నిర్మాణంలో అమరావతి ఒక ప్రపంచ స్థాయి ఐకాన్‌గా నిలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని, నిధుల పరంగా, మౌలిక సదుపాయాల పరంగా మద్దతు లభిస్తోందని వెల్లడించారు. పేదరికం నిర్మూలన కోసం పి-4 విధానాన్ని తీసుకువచ్చామని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి పేదల అభ్యున్నతికి కృషి చేయడమే ఈ పి-4 లక్ష్యమని వ్యాఖ్యానించారు. సంపదను సృష్టించి, ఆ సంపదను తిరిగి పేదల సంక్షేమానికి మళ్లించేలా ఈ విధానం ఉండబోతుందని సీఎం వివరించారు. ముంబై పర్యటనలో చంద్రబాబుకు లభించిన ఈ గౌరవం ఆంధప్రదేశ్ పెట్టుబడుల ఆకర్షణకు మరింత బలాన్ని చేకూర్చనుందని అధికారులు తెలిపారు. అమరావతిపై సీఎం వ్యక్తం చేసిన విశ్వాసం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.



## జస్టిస్ లీసా గిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లీసా గిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లీసా గిల్‌కు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ సాయంత్రం లోక్ భవన్‌లో ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఆమె ప్రమాణం చేయనున్నారు.



## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు 14 రోజుల రిమాండ్

కాకినాడ: వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు కాకినాడలోని మొబైల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి ఆయనను పోలీసులు తరలించారు.



## వైకాపా నేతల చేతిలోనే పెద్దదస్తగిరి హత్య

అమరావతి: కడప జిల్లాలో వైకాపా నేత, స్థిరాస్తి వ్యాపారి పెద్ద దస్తగిరిని హత్య చేసింది ఆ పార్టీ నేతలేనని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. హత్య జరిగినప్పుడు జగన్ కడప జిల్లాలోనే ఉన్నారని చెప్పారు. కడప మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి పేరు బయటకి రావడంతోనే ఆయనపై కేసు పెట్టారని అన్నారు. పెద్ద దస్తగిరి.. జగన్ మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి బినామీ కాదా? అని ప్రశ్నించారు.



## హైదరాబాద్ మెట్రో నిర్వహణకు కమిటీ ఏర్పాటు



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మే 1 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రభుత్వ నిర్వహణలోకి రానుంది. ఈక్రమంలో మెట్రో రైలు నిర్వహణకు సీఎస్ రామకృష్ణారావు ఛైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేసింది. హెచ్ఎంఆర్ఎల్ నిర్వహణకు అధికారులతో డైరెక్టర్స్ బోర్డు ఏర్పాటు చేసింది. దీనికి ఎండీగా ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌కు, జాయింట్ ఎండీగా శివేంద్ర ప్రతాప్‌కు బాధ్యతలు

# శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

### బిసి స్టడీ సర్కిల్ థీమ్ సాంగ్ విడుదల చేసిన పొన్నం

తెలంగాణ నుంచి శిక్షణ పొంది అత్యధిక ర్యాంకులు సాధించాలని సివిల్స్ ఆశావాహులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆలోచనతో సివిల్స్ పరీక్షలు రాస్తున్న వారికి 'రాజీవ్ అభయ హస్తం' పేరుతో ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో బీసీ స్టడీ సర్కిల్ థీమ్ సాంగ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ విడుదల చేశారు. పేజి 2లో ▶



## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

### లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి

### టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్

### మంత్రి సీతక్క వెల్లడి



2లో..

# ‘జమిలి’ ఎన్నికల బిల్లునూ ఓడించాలి

నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ భారతదేశంలోని మరే ఇతర పార్టీ వంటిది కాదు. గతంలోనూ, వర్తమానంలోనూ బీజేపీ వంటి పార్టీ మరొకటి లేదు. బీజేపీ లక్ష్యం సాధ్యమైనంత తరచుగా ఎన్నికలలో విజయం సాధించడం కాదు; ఎన్నికలలో గెలిచి అధికారంలో శాశ్వతంగా ఉండడమే సుమా! ఈ దృష్ట్యా బీజేపీ, చైనా కమ్యూనిస్టు పార్టీ వంటిది. చైనా కమ్యూనిస్టు పార్టీ తన సుదీర్ఘ ప్రస్థానంలో జపనీస్ దురాక్రమణదారులతో హోరాహోరీగా పోరాడింది. 1945లో జపాన్ చిత్తుగా ఓడిపోయిన తరువాత దేశీయ కొమింగ్ టాంగ్‌తో తలపడింది.




అంతర్యుద్ధం ప్రజ్వరిల్లింది. చైనా కమ్యూనిస్టు పార్టీ 1949లో అంతిమంగా జయపతాక నెగురవేసింది. తదాది చైనాలో కమ్యూనిస్టు పార్టీయే అధికారంలో కొనసాగుతోంది. మావో 1949లో ఏక పార్టీ పాలనా రాజ్య వ్యవస్థను ప్రకటించాడు. భారత్ 1947లో వలసపాలన నుంచి విముక్తి పొందింది. లౌకికవాద, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ఉపక్రమించింది. భారత రాజ్యాంగం 1950లో అమలులోకి వచ్చింది. ఈ రాజ్యాంగం బహుళ పార్టీ వ్యవస్థను అనుమతించింది. ప్రతి ఐదేళ్ల కొకసారి విధిగా ఎన్నికలు నిర్వహించాలని నిర్దేశించింది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికార బదిలీ శాంతియుతంగా జరిగేలా చేసింది. ప్రజాస్వామ్యమే భారత్, చైనాల మధ్య ఉన్న కీలక వ్యత్యాసం. తొలుత జనసంఘ్, పిదప భారతీయ జనసంఘ్, ప్రస్తుత భారతీయ జనతా పార్టీ.. భారత రాజ్యాంగాన్ని విశ్వసించినవే. జనసంఘ్ గానీ, భారతీయ జనతా పార్టీ గానీ ప్రజాస్వామ్య పాదులో మితవాద పార్టీలుగా ఎదిగాయి. మధ్యేవాద వామపక్ష పార్టీగా సుప్రసిద్ధమైన భారత జాతీయ కాంగ్రెస్ నుంచి భిన్నంగా ఉండేందుకు భారతీయ జనతా పార్టీ శతథా ప్రయత్నించింది. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి, లాల్‌కృష్ణ అద్వాణీ నాయకత్వంలో ఆ పార్టీ దశాబ్దాల పాటు ఒక ప్రజాస్వామిక పార్టీగా ఉన్నది. అయితే బీజేపీ రాజకీయ గురువు అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్)కు భారతదేశ రాజకీయ వ్యవస్థ, రాజ్యపాలనా పద్ధతి గురించి భిన్న దృక్పథముండేది. భారతదేశానికి ఒకే భాష, ఒకే సంస్కృతి ఒకే రాజకీయ పార్టీ ఉండాలని, సాధ్యమైనంతవరకు ఒకే మతం ఉండాలని ఆరెస్సెస్ ప్రగాఢంగా విశ్వసిస్తుంది.

ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ సర్వోన్నత నాయకుడు అయిన నరేంద్రమోదీ, భారత్‌పై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దక్పథాన్ని పూర్తిగా సమర్థించే సైద్ధాంతికవాది. అయితే ఆరెస్సెస్ లక్ష్యాన్ని ఎన్నికల విజయాల ద్వారా మాత్రమే సాధించడం అసాధ్యమని గుర్తించిన వాస్తవికవాద రాజకీయవేత్త ఆయన. ఆరెస్సెస్ ఆకాంక్షిస్తున్న భారతదేశ నిర్మాణం చాలా జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా చేపట్టే చర్యల ద్వారా మాత్రమే జరగగలదని మోదీ గుర్తించారు. ఈ దృక్కోణం నుంచే (2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ) మోదీ ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగ సంబంధిత, శాసన నిర్మాణ, పరిపాలనాపరమైన చర్యలు అన్నిటినీ చూడాలి. పౌరసత్వ (సవరణ) చట్టం, ఉమ్మడి పౌర స్మృతిని అమలులోకి తీసుకువచ్చేందుకు మోదీ సర్కార్ గట్టిగా ప్రయత్నిస్తోంది. జమ్మూ–-కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని తీసుకువచ్చి అమలుపరిచింది. అధికరణ 7, అధికరణ 162, రాజ్యాంగంలోని పదకొండు, పన్నెండు, పద్నాల్గవ విభాగాలలోని నిబంధనలకు సృజనాత్మక భాష్యాలు చెప్పారు. ఒకే దేశం ఒకే ఎన్నిక (వన్ నేషన్–-వన్ ఎలెక్షన్) బిల్లుకు పార్లమెంటు ఆమోదం సాధించేందుకు మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. ఇవన్నీ బీజేపీ ఘోషిస్తున్న వికసిత్ భారత్‌ను సాధించేందుకు ఉద్దేశించినవే. 2014–-24 సంవత్సరాల మధ్య నరేంద్ర మోదీ ప్రాబల్య ప్రాభవాలు బాగా పెరిగాయి. అజేయుడు అనే కీర్తి హారతులూ అందుకున్నారు. ఈ కారణంగానే 2024 లోక్‌సభ ఎన్నికలలో దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీకి 400కు పైగా సీట్లు ఇస్తారని నరేంద్ర మోదీ గట్టిగా విశ్వసించారు. అయితే భారత ప్రజలు మరోలా ఆలోచించారు. 400కు పైగా సీట్లు కాదు కదా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాధారణ మెజారిటీ కూడా ఆయనకు దక్కకుండా చేశారు. కేవలం 240 సీట్లు మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలపై విధిగా ఆధారపడక తప్పలేదు. 2024 నుంచి ఆయన చేస్తున్న ప్రయత్నాలన్నీ 2029 లోగా.. పోయిన బలాన్ని పునరుద్ధరించుకోవడానికి ఉద్దేశించినవే. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు–-2026 పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ ప్రభుత్వం విజయం సాధించి ఉంటే ఏమయ్యేదో ఊహించడం కష్టమేమీ కాదు. చట్ట సభలలో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించే పేరిట డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన)ను అనుమతించి ఉండేవారు. ఎన్నికలలో బీజేపీ విజయావకాశాలకు తోడ్పడే విధంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చివేసి ఉండేవారు. ఈ చర్యలు దేశ పాలనలో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యాన్ని గణనీయంగా తగ్గించివేసి ఉండేవి. మరీ ముఖ్యంగా, 2029లో ‘ఒకే దేశం–-ఒకే ఎన్నిక’ భావనను అమలుపరిచేందుకు ఉద్దేశించిన బిల్లుతో సహా ఇతర రాజ్యాంగ సవరణ బిల్లులు అన్నిటికీ పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ సర్కార్ సఫలమయి ఉండేది. 2024 సార్వత్రిక ఎన్నికల వరకు ఎన్నికలలో విజయం సాధించేందుకు అవసరమైన శక్తియుక్తులు అన్నీ తనకు ఉన్నాయని బీజేపీ భావించేది. తొమ్మిది హిందీ భాషా రాష్ట్రాలలోను, గుజరాత్‌లోను మహా పటిష్ఠమైన పార్టీ సంస్థాగత యంత్రాంగం; హిందీ భాషకు మంచి ప్రాచుర్యమున్న మహారాష్ట్ర, పంజాబ్, జమ్మూ ప్రాంతంలోని పలు జిల్లాల్లో చెప్పుకోదగిన ప్రజాబలం; కొదవ లేని ఆర్థిక వనరులు; విధేయ గవర్నర్లు; ఆదేశాలను భయభక్తులతో పాటించే ప్రభుత్వ అధికారులు, దర్యాప్తు సంస్థల అనుకూలత; ఎటువంటి మినహాయింపులు లేని మీడియా మద్దతు; భారత ఎన్నికల సంఘం వ్యూహాత్మక మద్దతు, ప్రభుత్వానికి అనుకూలంగా సంయమనంతో వ్యవహరిస్తున్న న్యాయవ్యవస్థ... ఇంతకంటే ఒక అధికార పార్టీకి కావల్సినదేముంటుంది? బీజేపీకి సమకూరిన ఈ సంపూర్ణ శక్తిసామర్థ్యాలకు అవరోధాలుగా ఉన్నవి దక్షిణాది రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్. ‘ఒకే దేశం ఒకే ఎన్నిక’ బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభిస్తే ప్రతిపక్ష కూటమిలో చీలికలు వచ్చే అవకాశమున్నదని నేను భావిస్తున్నాను. కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీలు, ఒకే ఒక్క రాష్ట్రానికి పరిమితమైన పార్టీలు ప్రతిపక్ష కూటమిలో ఉన్నాయి. ఈ పార్టీలలో చాలా వాటికి పరస్పర విభేదాలు ఉన్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలోను, స్థానిక స్వపరిపాలనా సంస్థల ఎన్నికలలోను అవి ఒక దానిపై ఒకటి పోటీ చేస్తుంటాయి. అదే సమయంలో, 2024లో మాదిరిగానే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో కూడా అవి ఒక కూటమిగా సంఘటితమయ్యే అవకాశమున్నది. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు (అంతిమంగా స్థానిక స్వపరిపాలనా సంస్థలకు) ఏకకాలంలో ఎన్నికలు జరిగిన పక్షంలో ప్రాంతీయ పార్టీలు ఏకమై ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేయడం సాధ్యం కాకపోవచ్చు.

అలా సంఘటితమై పోటీ చేస్తేనే లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని ఓడించేందుకు వాటికొక అవకాశం లభిస్తుంది. అయితే ఏకకాలంలో ఎన్నికల నిర్వహణతో అటువంటి సదవకాశం ప్రాంతీయ పార్టీలకు ఉండదు. కనుకనే ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు పార్లమెంటు ఆమోదం పొందేందుకు బీజేపీ అమిత ప్రాధాన్యమిస్తోంది. ఆరెస్సెస్ ఆకాంక్షిస్తున్న భారతదేశ నిర్మాణానికి ఆ చట్టం ఇతోధికంగా తోడ్పడగలదని బీజేపీ విశ్వసిస్తోంది. ప్రతిపక్షాలకు 2024 లోక్‌సభ ఎన్నికల పాఠమేమిటి? అనేక పార్టీలు ‘ఇండియా’ కూటమిగా సంఘటితమైనా భారతీయ జనతా పార్టీని ఓడించలేకపోయాయి. 240 సీట్లతో లోక్‌సభలో ఏకైక పెద్ద పక్షంగా

# పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయం

**విద్యార్థిని ఆత్మహత్య**



పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమో అన్న భయంతో విద్యార్థిని హత్య చేసుకుంది. మెదక్ జిల్లా కొత్తపల్లి తండాలో ఈ విషాద ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కొత్తపల్లి తండాకు చెందిన బానోత్ సాయిప్రియ (16) స్థానిక జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. ఈ ఏడాది జరిగిన పరీక్షలకు హాజరైంది. అయితే పరీక్షలు అయిపోయినప్పటి నుంచి ఫెయిల్ అవుతానేమో అని సాయిప్రియకు భయం పట్టుకుంది. దీంతో పరీక్షల అనంతరం దిగులుగా ఉండేది. ఇది గమనించి తల్లి ఆమెకు ధైర్యం చెప్పింది. ఫెయిల్ అయిన ఫర్వాలేదని చెప్పింది. అయినప్పటికీ సాయిప్రియ టెన్షన్ పడుతూనే ఉంది. ఈ క్రమంలోనే శుక్రవారం కుటుంబసభ్యులు ఎవరూ ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. ఇది గమనించిన సాయిప్రియ సోదరుడు తల్లికి చెప్పాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# ఎపిఎస్ ఆర్టీసికి జాతీయ అవార్డు

**సాంకేతిక వినియోగంలో విశిష్ట గుర్తింపు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు మరో జాతీయ అవార్డ్ లభించింది. సాంకేతిక వినియోగంలో విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా పీఎస్‌ఈ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్–2026 పురస్కారం దక్కింది. మెరుగైన ప్రజా రవాణా సహా డిజిటల్ సేవల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నందుకు గానూ ఈ అరుదైన గౌరవం పొందింది ఏపీఎస్‌ఆర్టీసీ. హైదరాబాద్‌లో జరిగిన ఇండియా పీఎస్‌ఈ సమ్మిట్‌లో ఈ అవార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు సహా ఇతర అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఏపీఎస్‌ఆర్టీసీ ఇప్పటికే డిజిటల్ టికెటింగ్, కార్గో సేవల్లో జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. ఇది ఆర్టీసీ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి అని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఃూగా.. ఈ ఏడాది జనవరి 16న గవర్నెన్స్ నౌ – 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలోనూ జాతీయ పురస్కారం పొందింది ఏపీఎస్‌ఆర్టీసీ. రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రయాణికులకు డిజిటల్ సేవలను అందించినందుకు గానూ అవార్డ్ దక్కింది. ఢిల్లీలో నాడు జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ చీఫ్ ఇంజినీర్(ఐటీ) వై.శ్రీనివాసరావు పురస్కారాన్ని అందుకున్నారు.

# అబద్ధాల ప్రచారంలో సజ్జల దిట్ట

**జగన్ హయాంలో రైతులు ఆత్మహత్యలు**

**నేడు వ్యవసాయానని పండగచేసి చూపుతున్నాం**

**సజ్జల వ్యాఖ్యలపై మండిపడ్డ అచ్చన్నాయుడు**



అబద్ధాలు ప్రచారం చేయడంలో వైసిఇ నేత సజ్జలకు ఉన్న ప్రావీణ్యం దేశంలో ఎవరికీ లేదని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అచ్చెన్నాయుడు ట్వీట్ పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో అప్పుల భారంతో రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ధ్వజమెత్తారు. నేడు కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా మారుస్తోందని వ్యాఖ్యానించారు. తమ గణాంకాలు ప్రస్తావించామని.. దమ్మంటే సమాధానం చెప్పాలని సజ్జలకు సవాల్ చేశారు. వైసీపీ వైఫల్యం వల్ల 2023–24లో 143 లక్షల మెట్రిక్ టన్నులకు ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయిందని అచ్చెన్నాయుడు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 237 లక్షల టన్నులకు పెంచి 51శాతం వృద్ధిని నమోదు చేసిందని ప్రస్తావించారు. ధరల స్థిరీకరణ నిధి కింద కేటాయింపులు పెంచి, సుమారు రూ.588 కోట్లతో పొగాకు, మామిడి, ఉల్లి, కోకో రైతులకు నేరుగా లబ్ది చేకూర్చామని వివరించారు. ఉల్లి రైతులకు గతంలో ఉన్న రూ.25 వేల నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.50 వేలకు పెంచి ఆదుకున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మొక్కజొన్న సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో నిరంతరం చర్చిస్తూ రైతులకు అనుకూల నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. మైక్రో ఇరిగేషన్‌లో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టామని చెప్పారు. వైసీపీ హయాంలో నిర్లక్ష్యంగా వదిలేసిన రూ.881 కోట్ల డ్రిప్, స్ప్రింక్లర్ బకాయిలను కూడా తామే చెల్లించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. ఆయిల్ పామ్ సాగులో ఏపీని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి, ఉ÷ఎంను రూ.1.52 లక్షల కోట్లకు చేర్చామని వెల్లడించారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఇంకా అబద్ధాలతో రైతులను మోసం చేయాలని చూస్తే ప్రజలే వైసీపీ నేతలకు తగిన బుద్ధి చెబుతారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# గుండాలను జైలుకు పంపిస్తాం

## ఎన్నికల రోడ్‌షోలో రాజ్‌నాథ్ సింగ్

పశ్చిమబెంగాల్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కుతోంది. రాష్ట్రం నుంచి గూండాలను ఏరివేసేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కట్టుబడి ఉందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'గూండాలను జైలుకు లేకుంటే పైకి పంపిస్తాం'అని హెచ్చరించారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో పశ్చిమబెంగాల్ ప్రజలకు ఎన్డీయే ఇచ్చిన హామీలను ప్రస్తావించారు. రైతుల, యువజన సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టిసారిస్తామని అన్నారు. 'బెంగాల్‌లో గూండాలకు చోటులేదని ఇంతకుముందు కూడా చెప్పాను. గూండాగిరి చేస్తే జైళ్లకు పంపుతాం. లేకంటే అంతకంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది. శాంతిభద్రతలను పటిష్టం చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధరలు, యువతకు ఉపాధి, మంచి రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి చేపడతాం' అని చెప్పారు. 'టీఎంసీ గూండాగిరి' పేరుతో బీజేపీ ఈసారి ఎన్నికల్లో విస్తృత ప్రచారం సాగిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం ఏప్రిల్ 19న జరిగిన ఎన్నికల ర్యాలీలో టీఎంసీ గూండాలు, సిండికేట్లు, అవినీతి శక్తులకు ఇదే చివరి ఛాన్స్ అని హెచ్చరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల లోపు ఈశక్తులన్నీ లొంగిపోవాలని, లేదంటే మే 4వ తేదీ తర్వాత ఎవర్నీ విడిచిపెట్టే ప్రసక్తేలేదని అన్నారు. ఏప్రిల్ 29లోగా సమీపంలోని పోలీస్ స్టేషన్లలో లొంగిపోవాలని సూచించారు. బెంగాల్ అసెంబ్లీ రెండో విడత పోలింగ్ ఈనెల 29న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# భాజపాలోకి రాఘవ్ చడాఢ..

మొదటిపేజీ తరువాయి

ఎంపీ రాఘవ్ చడాఢ కు యువతలో మంచి క్రేజ్ ఉంది. రాజ్యసభలో ఆయన వేసే ప్రశ్నలు, మాట్లాడే పద్ధతిని నెటిజన్లు తరచూ అభినందిస్తుంటారు. అయితే శుక్రవారం ఆయన ఆమ్‌ఆద్మీ పార్టీని వీడి భాజపాలోకి చేరడంపై అభిమానుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. పార్టీ మారుతున్నట్లు చడాఢ ప్రకటించిన 24 గంటల్లోనే సోషల్ మీడియాలో ఆయన ఫాలోయింగ్ తగ్గిపోయింది. ఈ ఎంపీకి ఇన్‌స్టా లో 14.6 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా.. నిన్నటినుంచి నేటి మధ్యాహ్నానికి ఆ సంఖ్య 13.5 మిలియన్లకు తగ్గింది. ఆయన నిర్ణయాన్ని జెన్‌జీ వ్యతిరేకించడమే దీనికి కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయం వ్యక్తంచేశారు. చడాఢకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోయింగ్ తగ్గిపోవడంపై ఎన్సీపీ(ఎస్పీ) అధికార ప్రతినిధి అనీష్ గవాండే మాట్లాడుతూ.. ఇంటర్నెట్ మిమ్మల్ని రాత్రికి రాత్రే హీరోగా చేయగలదు.. అలాగే రాత్రికి రాత్రే జీరోకి కూడా పడేయగలదని అన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయం నచ్చని కారణంగానే 10 లక్షల మంది యువత రాఘవ్ చడాఢను అన్‌ఫాలో చేశారన్నారు.

# మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన
పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు 14

# రోజుల రిమాండ్

మొదటిపేజీ తరువాయి

డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను డబ్బులిచ్చి లొంగదీసుకునేందుకు ప్రయత్నించడం, చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడిన కేసులో.. అనంతబాబును శు క్రవారం పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

బీసీ స్టడీ సర్కిల్‌లో 100 మందికిపైగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు రాసే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు మోటివేషనల్ థీమ్ సాంగ్‌ను విడుదల చేశామని చెప్పారు. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ థీమ్ సాంగ్ రూపొందించారని ఆయన వివరించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత ఆత్మస్థైర్యంతోపాటు లక్ష్యంతో ముందుకు సాగాలని కోరారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్స్, గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి భవిష్యత్తులో ఉన్నతాధికారులుగా ఎదిగే అవకాశాన్ని జారవిడవకుండా కృషి చేయాలని సివిల్స్ ఆశావాహులకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

మొదటిపేజీ తరువాయి

మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ఫ్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ఫ్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్మని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటివరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# అమిత్ షాపై లీగల్ కేసు వేస్తాం

**బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రకటన**

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రచారంలో రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై లీగల్ కేసు వేయనున్నట్టు పశ్చిమబెంగాల్ మమతా బెనర్జీ తెలిపారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికలు ముగిసిన తర్వాత టీఎంసీ కార్యకర్తలను 'తలకిందులుగా వేలాడదీస్తాం' అంటూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఒక హోం మంత్రి స్థాయికి తగవని, ఇలాంటి దురుసు పోగడలతో బెంగాల్ ఓటర్ల మనసులు గెలుచుకోలేరని అన్నారు. ఎన్నికల తర్వాత జనాలను తలకిందులుగా వేలాడదీస్తామంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి మైండ్‌సెట్ ఉన్న వాళ్లు బెంగాల్‌లో ఎప్పటికీ గెలవలేరు' అని మమత అన్నారు. ఆరంబాగ్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, 29న ఆరాంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే మే 5వ తర్వాత వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. 'దీదీ గూండాలను నేను హెచ్చరిస్తున్నాను. 29న ఇళ్ల నుంచి బయటకు రాకండి. 29న ఆరంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే తలకిందులుగా వేలాడదీసి దారిలో పెడతాం' అని అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తుది విడత పోలింగ్ ఈనెల 29న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# త్రాగునీటి సరఫరా పై హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలి

- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో నిరంతర నీటి సరఫరా నిర్ధారించాలి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ ఏప్రిల్:25**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగు రోజుల్లో పెండింగ్ త్రాగునీటి సమస్యల పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు వేసవికాలంలో త్రాగునీటి కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశం ద్వారా భద్రాచలం పి ఓ రాహుల్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్లు మిషన్ భగీరథ పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలెక్టర్ వేసవిలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు మిషన్ భగీరథ అధికారులు ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు ప్రతి మండలం గ్రామంలో బోర్‌వెల్లు చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేపట్టాలని స్పష్టం చేశారు మోటార్లలో లోపాలు తలెత్తినపుడు తక్షణమే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు త్రాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు

జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని గ్రామాల్లో చివరి దూర ప్రాంతాలకు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు సమస్య తలెత్తిన వెంటనే గరిష్టంగా 24 గంటల్లోపు పరిష్కరించాలన్నారు

మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు అనంతరం మండలాల వారీగా త్రాగునీటి సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ముఖ్యంగా చర్ల దుమ్ముగూడెం మండలాల్లో గుత్తికోయ హ్యాబిటేషన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయని గుర్తించి వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు

పాల్వంచలో 55 చర్లలో 54 దుమ్ముగూడెంలో 55 త్రాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణలో వాటిని ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారా ఇంకా పనులు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేస్తూ నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు

# మల్కాజిగిరిలో సేవా జోష్ -- ఎన్టీఆర్ ఫ్యాన్స్ రక్తదాన శిబిరం..





**మల్కాజిగిరి 25 ఏప్రిల్ (జన సముద్రం న్యూస్):**

జూనియర్ ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరిలో అభిమానులు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత సామాజిక సేవల్లో ముందుండాలని జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు కేతారి విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం మల్కాజిగిరిలోని మధుర బాంక్వెట్ హాల్స్‌లో తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 43 కేంద్రాల్లో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిబిరంలో సుమారు 203 మంది యువతి యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి సమాజానికి తమ వంతు సేవ అందించారు. కార్యక్రమంలో పెదరాల శరత్ చంద్ర, కుమార్ యాదవ్, నరసింహారావు, నందిపాటి మురళీ, ఆకునూరి శివ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మధుర బాంకెట్స్ అధినేత గోనుగుంట్ల వెంకట్రావుకు ఎన్టీఆర్ అభిమాన సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటమి జీర్ణించుకోలేక స్థాయి మరిచి మాట్లాడటం రాజకీయ పతనానికి నిదర్శనం.

- ప్రజలు బుద్ధి చెప్పినా అదే అహంకారంతో పిచ్చి రాతలు రాస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు.
- మా నాయకుడిపై దుర్భాషలాడితే ఊరుకునేది లేదు -- ఖబర్దార్..!

సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యక్తిగతంగా దుర్భాషలాడుతూ అసభ్య పదజాలంతో మాట్లాడిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సమావేశం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ---

ప్రజల తీర్పుతో పక్కకు పెట్టబడిన మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు, పదవులు పోయిన బాధతో స్థాయి మర్చిపోయి ఇప్పుడు మా నాయకుడిపై దుర్భాషలాడుతూ రాజకీయ ప్రాధాన్యం సంపాదించుకోవాలని ప్రయత్నించడం దురదృష్టకరం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటమి ఒక గుణపాఠమని, కానీ కొందరికి అది అర్థం కావడం లేదని విమర్శించారు.

ప్రజలు ఇప్పటికే తమ తీర్పును స్పష్టంగా ఇచ్చారని, గత ఎన్నికల్లో ఎవరికీ మద్దతు ఇచ్చారో చూపించారని పేర్కొన్నారు. అయినప్పటికీ అదే అహంకారంతో పిచ్చి రాతలు రాస్తూ నాయకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని గట్టిగా హెచ్చరించారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. వ్యక్తిగత దూషణలు, అసభ్య వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతికి విరుద్ధమని, ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, భవిష్యత్తులో ప్రజలే తగిన సమాధానం ఇస్తారని స్పష్టం చేశారు..అనంతరం మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ బండి వెంకటేశ్వర్లు , కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత , అనంతారం ఉపసర్పంచ్ పూజారి వెంకన్న , మండల నాయకులు బరపటి వెంకన్న , దుర్గం కన్నయ్య , పోలేబోయిన పాపారావు , వగలబోయిన శ్రీను ,జలగం అయిలయ్య ,జిమ్మిడి నవీన్ , రామటెంకి వెంకన్న , రామటెంకి దామోదర్ ,జాడి లక్ష్మీనారాయణ , రాంబాబు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సహా చట్టం సాధన కమిటీ జాతీయ కార్యదర్శిగా మారకం నవీన్ కుమార్ గౌడ్ ఏకగ్రీవ ఎంపిక





**ఎల్కతుర్తి ఏప్రిల్ 25(జనసముద్రం)**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కీలక సమావేశంలో సంస్థకు సంబంధించిన పలు ముఖ్య నిర్ణయాలు తీసుకోబడ్డాయి. జాతీయ సహాయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో, సంస్థ కార్యదర్శిగా మారకం నవీన్ కుమార్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జాతీయ సహాయ కార్యదర్శి మారకం నవీన్ కుమార్ గౌడ్‌కు సభ్యులు, కార్యకర్తలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధికి, సమాచార హక్కు చట్టం ప్రచారానికి ఆయన కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంస్థ భవిష్యత్ కార్యాచరణ, ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపు, పారదర్శక పాలన కోసం తీసుకోబోయే చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమం సంస్థ ఫౌండర్ జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు, ప్రముఖులు పాల్గొని సంస్థ బలోపేతానికి తమ మద్దతును ప్రకటించారు. సమావేశం ముగింపులో, సంస్థను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# నీటి కష్టాల్లో గ్రామానికి అండగా సర్పంచ్ ఏనిక ఉషారాణి.

- మోటార్‌తో ఇంటింటికీ నీటి సరఫరా.
- చింతిర్యాల సర్పంచ్ ఏనిక ఉషారాణి సేవాభావానికి గ్రామ ప్రజల ప్రశంసలు.

**జనసముద్రం న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్: అశ్వాపురం మండలం ఏప్రిల్ 25:**



అశ్వాపురం మండలం కట్టంవారిగూడెం గ్రామంలో తీవ్ర నీటి సమస్య నెలకొనడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి కాలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా ఆలస్యంగా రావడం, తక్కువ పరిమాణంలో మాత్రమే నీరు అందడం వల్ల త్రాగునీరు మరియు గృహ అవసరాలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను గమనించిన చింతిర్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఏనిక ఉషారాణి స్పందిస్తూ, “ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా అది పరిష్కరించడం నా బాధ్యత” అని తెలిపారు. తన స్వంత వాటర్ మోటార్ సహాయంతో వాటర్ ట్యాంక్‌ను నింపించి, గ్రామంలోని ఇంటింటికీ నీటిని సరఫరా చేసే ఏర్పాట్లు స్వయంగా చేపట్టారు. సర్పంచ్ చొరవతో గ్రామ ప్రజలకు త్రాగునీరు, గృహ అవసరాల కోసం నీరు అందుబాటులోకి రావడంతో ఈ సేవాభావానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, “గ్రామ ప్రజలకు నీటి సమస్య లేకుండా చూసుకుంటాను. అవసరమైతే వాటర్ ట్యాంక్ ద్వారా నిరంతరం నీరు అందిస్తాం” అని సర్పంచ్ ఉషారాణి హామీ ఇచ్చారు. అలాగే, మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణ లోపం, సరిపడా ట్యాంక్ కెపాసిటీ లేకపోవడం వంటి అంశాలు కూడా సమస్యకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. మారుమూల పల్లెల్లో ప్రభుత్వ దృష్టి సారించి, అవసరమైన వాటర్ ట్యాంకులు మరియు నీటి వసతులు కల్పించాలని కోరారు. చింతిర్యాల గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి పరిష్కరిస్తాను” అని ఈ సందర్భంగా సర్పంచ్ ఏనిక ఉషారాణి మరోసారి భరోసా ఇచ్చారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



అశ్వాపురం మండలం మారెళ్ళపాడు గ్రామంలో కొనసాగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులతో సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు సాగునీరు సమృద్ధిగా అందించేందుకు ఈ ప్రాజెక్ట్ ఎంతో కీలకమని పేర్కొంటూ, రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్ష్మయ్య సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , సర్పంచ్ లు యేనిక ఉషారాణి, తెల్లం నాగమణి, మచ్చా నరసింహ రావు, సబ్కా పిచ్చయ్య, నాయకులు మాదినేని రాంబాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి, లంకమల్ల కొండలరావు, తూము వీరరాఘవులు, బరాజు సంపత్ కుమార్, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ, ఎండి. శర్ఫుద్దిన్, యేనిక రవి, సోడే వెంకటేశ్వర్లు, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, రావులపల్లి వెంకటనర్సయ్య, నూకల సంపత్, గుండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కోర్టు ఆవరణలో మౌలిక సదుపాయాలు కల్పించాలి: జిల్లా జడ్జికి బార్ అసోసియేషన్ విన్నపం

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్: భద్రాచలం, ఏప్రిల్ 25;**



భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మరియు అడిషనల్ కోర్టు ప్రాంగణంలో కక్షిదారులు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు సెషన్స్ జడ్జి జి. ప్రేమలత కు భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసి, కోర్టు ఆవరణలో ఉన్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా దూర ప్రాంతాల నుండి వచ్చే కక్షిదారుల సౌకర్యార్థం కోర్టు ప్రాంగణంలో కోర్టుకు వచ్చే ప్రజల కోసం నాణ్యమైన ఆహారం, అందుబాటులో ఉండేలా క్యాంటీన్ ఏర్పాటు చేయాలి. అత్యవసర పత్రాల నకళ్ల కోసం బయటకు వెళ్లకుండా ప్రాంగణంలోనే జిరాక్స్ మిషన్ అందుబాటులో ఉంచాలని .న్యాయవాదులకు, కక్షిదారులకు అవసరమైన ఇతర కార్యాలయ పనుల కోసం తగిన వసతులు కల్పించాలని కోరినారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు,కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు సున్నం రమేష్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ టి. లలిత, లైబ్రరీ సెక్రటరీ పగడాల కవిత, లేడీ రిప్రజెంటేటివ్ ఎం. తరుణి, మాజీ అధ్యక్షులు కోట దేవదానం, సీనియర్ న్యాయవాదులు పోకల మోహన్ కృష్ణ, ఆశ్రిత ఇతర సభ్యులు పాల్గొన్నారు. వినతి పత్రంపై స్పందించిన జిల్లా జడ్జి, ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మెట్ పల్లి లో మేడే పోస్టర్ విడుదల

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25 :**



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయం ముందు ఏఐటియూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎశమేని ఆధ్వర్యంలో మేడే పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎశమేని గణేష్, ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాల ప్రతీకగా మేడేకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. కార్మికుల కష్టానికి గౌరవం ఇవ్వాలని, వారి సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని, కార్మికులకు భద్రత, కనీస వేతనాలు, సామాజిక భద్రత అంశాల్లో నష్టం కలిగించే ప్రమాదం ఉందని విమర్శించారు. కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ, మేడే సందేశం ప్రతి కార్మికుడికి చేరేలా చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మికసంఘ నాయకులు ఏఐటీయూసీ నాయకులు రామిల్ల రాంబాబు, ఎండి ఉస్మాన్, సమీర్, సెంట్రింగ్ యూనియన్ ప్రెసిడెంట్ గద్దల బాలరాజు, జలంధర్, నాగరాజు, మల్లాపూర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు

# సమస్యల్ని వెంటనే పరిష్కరిస్తాం బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26**



కూకట్పల్లి నియోజకవర్గం ఖైతలపూర్ డివిజన్ పరిధిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీ యొక్క నూతన కార్యవర్గ సభ్యులు టీపీపీసీ ఉపాధ్యక్షులు , కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి పలు సమస్యలు తేవడం జరిగింది . ఈ సందర్భంగా బండి రమేష్ స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీని సందర్శించి అసోసియేషన్ సభ్యులతో పాటు సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు నాల వెడల్పు ,రిటైనింగ్ వాల్ సమస్య , అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ లైన్ సమస్యలు బండి రమేష్ దృష్టికి తేవడం , తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా సంబంధిత అధికారులకు మార్గదర్శకత్వం సూచించడం జరిగింది. భవిష్యత్తులో కూడా స్వాన్ లేక్ నివాసితులకు ఇటువంటి సమస్య వచ్చినా తక్షణమే వచ్చి పరిష్కార మార్గం చూపుతానని అసోసియేషన్ సభ్యులకు తెలపడం జరిగింది.

# చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 25, 2026:**





చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమం ఈనెల 9 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలలో మొదటి 6 సంవత్సరాల కాలంలో మెదడు అభివృద్ధి గరిష్టంగా ఉంటుందని, ఈ విషయం ప్రధాన అంశంగా పరిగణలోకి తీసుకుని ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పోషకాహారం అత్యవసరమని, గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలకు సరైన ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు, బాలల పోషకాహారం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, తొలి వేయి రోజులలో సరైన పోషణ, శిశు అభివృద్ధిపై దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా ఆటల ఆధారిత విద్యను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. పోషణ పంచాయతీలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలలో స్క్రీన్ టైమ్ తగ్గించే దిశగా తల్లిదండ్రులకు మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. నలుగురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, బాలలకు అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ ధ్రువపత్రాల అందజేత కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా స్థానిక సమాజం, తల్లులు, సంరక్షకులను భాగస్వామ్యం చేస్తూ పోషకాహారం పై విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గ అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీ ఎన్నిక

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**



స్థానిక పద్మశాలి భవనంలో ఈరోజు అఖిల భారత యాదవ మహాసభ నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు మరియు లింగమంతుల పెద్దగట్టు చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ విచ్చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకయ్య యాదవ్, గొట్టే రామయ్య యాదవ్, యల్లావుల రాములు, జక్కుల శంభయ్యల సూచనల మేరకు ఈ సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా జక్కుల మల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా జడ సత్యనారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల శంభయ్యా యాదవ్, మరియు కోశాధికారిగా యాల్లావుల రమేష్ యాదవ్ నియామకమయ్యారు. అలాగే సహాయ కార్యదర్శులుగా సోమనబోయిన బాలరాజు, బత్తుల శంకర్, పండగ కొరివిరయ్య, మేకల ఆంజనేయులు, చింతల వెంకటేశ్వర్లు, మరియు కార్యవర్గ సభ్యునిగా బొమ్మన బోయిన సైదులును మరియు టౌన్ అధ్యక్షులు గా గొట్టెనాగరాజు యాదవ్ నుఎన్నుకోవడం జరిగింది. యాదవ సామాజిక వర్గ బలోపేతానికి, హక్కుల సాధనకు నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల వెంకన్న, జిల్లా నాయకులు కోడి లింగ యాదవ్, చింతకాయ లింగయ్య యాదవ్ మరియు హుజూర్ నగర్ యాదవ పెద్దలు చింతకాయల సైదులు , జక్కుల జయ రామ్, జడ అంజి, జడ రామకృష్ణ ,గొట్టే కిరణ్ ,కొండలు,గడ్డం అనిల్ , మరియు తదితరులు పాల్గొన్నారు

# పినపాక మండలంలో విస్తరిస్తున్న మద్యం సిండికేట్ వ్యాపారం -- పల్లెల్లో చిచ్చు, కుటుంబాలపై కరాళం!

- గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు -- బడి, గుడి పక్కనే విచ్చలవిడిగా విక్రయం..
- మద్యం సిండికేట్ దందా -- ఒక్కో బాటిల్‌పై 20 నుంచి 60 వరకు అదనపు దోపిడీ.
- వైన్ షాపుల్లో బ్రాండ్ల కొరత సృష్టించి బెల్ట్ వ్యాపారులకు ప్రోత్సాహం.
- ఎక్సైజ్ శాఖ మౌనం -- "మామూళ్ల బంధం"పై ప్రజల బహిరంగ ఆరోపణలు.
- లూజ్ మద్యం విక్రయాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు
- మద్యం వల్ల కుటుంబాలు కలహాలు -- మహిళల ఆవేదన.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్: పినపాక మండలం ఏప్రిల్ 25;**




పినపాక మండలంలో మద్యం అక్రమ వ్యాపారం రోజురోజుకు విస్తరిస్తూ పల్లెల్లో చిచ్చు రేపుతోంది. మండలంలోని గ్రామాల్లో గల్లీ గల్లీకి కిరాణా దుకాణాలు బెల్ట్ షాపులు వెలిసి, బడి--గుడి అనే తేడా లేకుండా మద్యం విక్రయం జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పర్యవేక్షణ లోపంతో మందుబాబులు జేబులు ఖాళీ చేసుకుంటుండగా, కుటుంబాలు ఆర్థికంగా కూలిపోతున్నాయి. అనారోగ్య సమస్యలు పెరుగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మద్యం సిండికేట్ వ్యాపారులు ఒక్కో బాటిల్‌పై 20 నుంచి 60 వరకు అదనంగా వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో లైసెన్సు ఉన్న వైన్ షాపుల్లో కావాల్సిన బ్రాండ్లు దొరకకుండా కృత్రిమ కొరత సృష్టించి, బెల్ట్ షాపుల ద్వారా అధిక ధరలకు విక్రయం జరుపుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అనుమతి లేకుండా గ్రామాల్లో నడుస్తున్న బెల్ట్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, "మామూళ్ల బంధం" వల్లే ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇంకా కొన్ని చోట్ల లూజ్ మద్యం విక్రయం జరుగుతుండటం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో గ్రామాల్లో గొడవలు, కుటుంబ కలహాలు, అల్లర్లు పెరిగి పోలీసులకు సవాల్‌గా మారింది. చిన్నపిల్లలకే మద్యం అలవాటు పెరుగుతుందనే భయం వ్యక్తమవుతోంది.

మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, "మద్యం మా ఇళ్లలో శాంతిని నాశనం చేస్తోంది. కుటుంబాలు పాడవుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమ బెల్ట్ షాపులను మూసివేయాలని, వైన్ షాపుల్లో అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మద్యం మాఫియాను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "మద్యం మాఫియాను అరికట్టకపోతే పినపాక పల్లెలు సర్వనాశనం" అయ్యేలా ఉన్నాయని ఇకనైనా కళ్ళు తెరిచి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల కోరుతున్నారు.

## మేడేను విజయవంతం చేయాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి కుమార్ హుజూర్నగర్**



ప్రపంచవ్యాప్తంగా కార్మికులు జరుపుకునే పండుగ మే డే (మే 1) కార్యక్రమాలను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున కార్మికులు, ఉద్యోగులు, శ్రమజీవులు పాల్గొనాలని టిఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పిలుపునిచ్చారు

హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో కార్మిక వర్గం స్వాతంత్ర్యం రాకముందు నుంచే అనేక పోరాటాలు చేసి హక్కులను సాధించుకున్నదని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికులకు మెడలో ఉరితాడు లాంటివని విమర్శించారు.

దేశవ్యాప్తంగా ఐక్య కార్మిక సంఘాలు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అనేక రూపాల్లో ఆందోళనలు చేపట్టినా, ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని అన్నారు. రోమ్ నగరం తగలబడుతున్నప్పుడు నీరో చక్రవర్తి పిడేల్వాయించినట్లు, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గతంలో ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు, గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ వర్కర్లను శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు. అంతవరకు కనీసం నెలకు రూ. 26,000 వేతనం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కష్టాల నాగరాజు, శ్రావణి, కాటయ్య, మేరీ, వెంకన్న, రామారావు, సరిత, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు,
టిఎన్టీయూసీ హుజూర్నగర్

## మక్కల కొనుగోళ్ళను మరింత వేగవంతం చేయాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 25(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మక్కల కొనుగోళ్ళ ను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. శనివారం మక్కల (మొక్కజొన్నల ) కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మక్కల కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు తమ పంట ఉత్పత్తులను తెచ్చారని, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మక్కలను విక్రయించేందుకు అక్కడ ఉన్న రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ మక్కల కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని సూచించారు. సరిపడ గన్నీ సంచులు కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. రైతుల నుంచి మక్కలను కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా గోదాముకు తరలించాలన్నారు. టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకూడదని సూచించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంతాజీ, తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూరారం బ్రిడ్జి వద్ద నిలిచిన లారీ -- అధికారుల నిర్లక్ష్యంతో కొనసాగుతున్న ట్రాఫిక్ కష్టాలు

- ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలి
- రాత్రి వేళల్లో హెచ్చరిక లైట్లు, ఏర్పాటు చేయాలి
- నిలిచిపోయిన లారీని తొలగించాలి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 25(జనసముద్రం)**



హనుమకొండ -- నిజామాబాద్ ప్రధాన రహదారిలో ఎల్కతుర్తి మండలం సూరారం బ్రిడ్జి వద్ద రెండు రోజులుగా నిలిచిపోయిన లారీ కారణంగా రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. మొక్కజొన్న లోడుతో వెళ్తున్న ఈ లారీ సాంకేతిక లోపంతో నడిరోడ్డుపైనే ఆగిపోవడం వల్ల వాహనాల రద్దీ తీవ్రమైంది. ఈ ఘటనతో ప్రతిరోజూ వందలాది వాహనాలు గంటల తరబడి నిలిచిపోతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అత్యవసర సేవలకు సంబంధించిన అంబులెన్స్‌లు, సరుకు రవాణా వాహనాలు కూడా ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం ఆందోళన కలిగిస్తోంది. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. లారీ వద్ద ఎలాంటి హెచ్చరిక సూచనలు, పార్కింగ్ లైట్లు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి. స్థానికులు తాత్కాలికంగా జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ, ఇది సరిపోవడం లేదు. ఇంతటి సమస్య నెలకొన్నప్పటికీ సంబంధిత రహదారి శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు స్పందించకపోవడం పట్ల వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అని వారు చెబుతున్నారు. మరింత ఆలస్యం చేస్తే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు సంబంధిత అధికారులు ఈ సమస్యను తొందరగా పరిష్కరించి వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్క ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 25**



ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా, రహదారులు, మౌలిక వసతులు, అభివృద్ధి పనులు మరియు ప్రజల రోజువారీ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎం కి వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్కని మర్యాదపూర్వకంగా కలిసిన వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి ధనసరి సీతక్క ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు ఆర్ ఌ బి రోడ్డు నుండి వెంకన్నగూడెం బీటీ రోడ్డు వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మంత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఈ రహదారి ఎంతో కీలకమని, ఈ రోడ్డు మంజూరు అయితే ఆ ప్రాంత అభివృద్ధికి పెద్ద ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మంత్రి సీతక్క ఈ వినతిని సానుకూలంగా పరిశీలించి అతి త్వరలోనే రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి కొత్తపేట గంధంపల్లి సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.



అశ్వాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



మణుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు

- సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్: అశ్వాపురం మణుగూరు ఏప్రిల్ 25:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు సమర్పిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న ఉన్నత పదవిలో ఉన్న ముఖ్యమంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజకీయ విభేదాలు ఉన్నా వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. రేగా కాంతారావు చేసిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇదే విషయంపై మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా తీవ్రంగా స్పందిస్తూ, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని రాజకీయ నాయకులకు సూచించారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 25, 2026:**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి గూడూరి, శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళ లతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల



జాబితాలు https://ceotelangana.nic.in, https://ceotelangana.nic.in, ఓటర్ సర్వీస్ పోర్టల్ https://voters.eci.gov.in, https://voters.eci.gov.in లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి, ఇతరులు), వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని/ సవరించాలని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలు మారిన ఓటర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానల్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో చెత్త సేకరణకు ఉపయోగించే వాహనాల ద్వారా టామ్ టామ్ ప్రచారం నిర్వహించి ఓటర్లను చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ .

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఏప్రిల్ 25)**

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గడ్డం నారాయణ రెడ్డి గారికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.





పొన్నాల గార్డెన్స్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె హాజరై, నూతన చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం నారాయణ రెడ్డి గారు నిరంతరం కృషి చేస్తారని, వారి నాయకత్వంలో జగిత్యాల మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, జిల్లా గ్రంథాలయం చైర్మన్ దినేష్,తదితర ప్రముఖుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది.

ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోమల వృద్ధి అరికట్టేందుకు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 25, 2026:**

దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులను నిరోధించేందుకు దోమల వృద్ధిని అరికట్టాలని, ఇందు కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి మండలం ఊరు మందమర్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారులు డా. సుధాకర్ నాయక్, డా. ప్రసాద్ లతో కలిసి హాజరై కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధులను పూర్తిగా నిరోధించవచ్చని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యాచరణలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య





కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, వర్షాకాలంలో మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దోమల అభివృద్ధిని అరికట్టేందుకు బ్లీచింగ్ పిచికారి, ఆయిల్ బాల్స్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, డ్రై డే కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాధులను నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ గిరిజన ప్రాంతాలలో ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని, వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని, మురుగు కాలువలలో చెత్తాచెదారం తొలగించాలని తెలిపారు. మలేరియా పరీక్ష కొరకు ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఉచిత రక్త పరీక్ష కిట్ల ద్వారా చర్యలు చేపట్టి, ఉచిత మందుల సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు సమయపాలన పాటిస్తూ తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నియంత్రణ కొరకు పని చేసి ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిహెచ్‌ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నామ్ దేవ్, అల్లాడి శ్రీనివాస్, వైద్యాధికారులు, వైద్యులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల విధానాలు నచ్చకే పార్టీని వీడాం

**ఎంపి రాఘవ్ చద్దా మరోమారు వెల్లడి**



భాజపాలో చేరిన ఎంపీ రాఘవ్ చడా&ధ ఆమ్ ఆద్మీపార్టీని వీడటంపై మరోసారి స్పందించారు. తనతోపాటు మరో ఆరుగురు ఎంపీలు భయంతో పార్టీని వీడలేదని, కేజీవ్రాల్ విధానాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు.

తాజా పరిణామాలపై మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం ఆ పార్టీ సరైన మార్గంలో వెళ్లడం లేదని ఆరోపించారు. అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలు, నేతలు పార్టీని వీడారు. మరికొందరు విడిచిపెట్టే ప్రక్రియలో ఉన్నారు. అందులో ఉండటానికీ ఎవరూ ఇష్టపడటం లేదు. భయం వల్ల పార్టీని వీడలేదు. నిరాశ, నిస్పృహ, అసహ్యం వల్లే బయటకు వచ్చాం. శీష్ మహల్ కారణంగా ఆమ్‌ఆద్మీ ప్రతిష్ఠ దెబ్బతింది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి ప్రధాన కారణం అదే. ఎన్నికలు జరిగి ఏడాది లోపే శీష్ మహల్ పార్ట్ 2 వచ్చేసింది' అని రాఘవ్ చడా&ధ విమర్శించారు. అవినీతిపరులు, రాజీపడిన వారి చేతుల్లోకి ఆ పార్టీ వెళ్లిపోయిందని ఇటీవల బయటకు వచ్చిన ఎంపీలందరూ భావిస్తున్నట్లు చెప్పారు. దేశం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆ పార్టీ పనిచేస్తోందని రాఘవ్ అంతకుముందు ఆరోపించారు. తాను వారి నేరాల్లో భాగం కావాలని అనుకోవడం లేదని, సరైన పార్టీలో ఉన్న భావన తనలో లేదన్నారు.

# ఈ నెల 27న ప్రజావాణి రద్దు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 25, 2026:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల సమస్యలపై ప్రభుత్వం ఈ నెల 27వ తేదీన హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినందున 27వ తేదీన రద్దు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, మే 4వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



# సీతారామచంద్రస్వామి దేవస్థానానికి విరాళాలు అందించిన భక్తులు మాధవరం కృష్ణారావు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26**

కూకట్ పల్లి పరిధిలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంనకు క్యాంపు కార్యాలయములో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్పల్లి విజ్ఞానపురి కాలనీ వాస్తవ్యులు శనివారం రోజున పి. రాజేష్ కుమార్ రెడ్డి పి. వినీత పుణ్య దంపతులు (5,01,116) లక్షల వేయిరూపాయలు) కూకట్పల్లి వాస్తవ్యులు. కంచనపల్లి నాగరాజు పల్లవి దంపతులు (1,16,000) (లక్ష పదహారు వేలు) ఎస్ పవన్ కుమార్ శాలిని పుణ్య దంపతులు (1,01,116) లక్ష వేయిరూపాయలు) చౌదరి సూర్యారావు సులోచన దంపతులు (50,116) (వేల రూపాయలు) ఎన్ శ్రీనివాసరావు చిన్న (తులసి) కి విరాళముగా చెక్కులు అందించారు.

# అవినీతిలో కూరుకు పోయిన కేజ్రీవాల్



**అందుకే పార్టీని వీడాల్సి వచ్చింది**

**ఎంపీ స్వాతి మాలీవాల్ తీవ్ర విమర్శలు**

దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ పై ఎంపీ స్వాతి మాలీవాల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించినప్పుడు నిజాయితీగా ఉన్న కేజ్రీవాల్ అధికారంలోకి వచ్చాక అవినీతిలో కూరుకుపోయారని ఆరోపించారు. 2011లో దిల్లీలో తాము అవినీతి వ్యతిరేక ఉద్యమం చేపట్టిన సమయంలో.. ఆయన చిరిగిన దుస్తులు వేసుకునేవారని..రెండు రూపాయల పెన్ను వాడుతూ.. పూర్తిగా పాడుబడిన కారులో తిరిగేవారని గుర్తుచేశారు. దేశంలోని వ్యవస్థల్లో మార్పు తెస్తారనే నమ్మకంతో తామంతా కేజీవ్రాల్ వెనుక నడిచామన్నారు. అయితే సీఎంగా అధికారంలోకి వచ్చిన తర్వాత.. రూ.100 కోట్లతో విలాసవంతమైన ఇల్లు కట్టుకున్నారని దుయ్యబట్టారు. పార్టీని వీడినందుకు అందరూ తమను ద్రోహులుగా భావిస్తున్నారని..కానీ అసలైన ప్రజా ద్రోహి కేజీవ్రాలేనని ఆమె మండిపడ్డారు. 2006 నుంచి తాను అరవింద్ కేజీవ్రాల్‌తో కలిసి పని చేశానని.. ప్రతి ఉద్యమంలోనూ ఆయనకు మద్దతిచ్చానని తెలిపారు. అయినప్పటికీ కేజీవ్రాల్ నివాసంలోనే ఆయన వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌తో తనను తీవ్రంగా కొట్టించారన్నారు. దిల్లీలో ఆప్ ఓటమి తర్వాత వారి అవినీతి పంజాబ్‌కు పాకిందన్నారు. తాను ఎవరి బలవంతం మీదనో భాజపాలో చేరలేదని.. ప్రధాని మోదీ నాయకత్వంపై ఉన్న నమ్మకంతోనే చేరానని స్పష్టం చేశారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోగల వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25**




మెట్ పల్లి మండలం లోని మెట్ల చిట్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోగల వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు విట్టంపేట్ , రంగారావుపేట్, రామ లచ్చక్కపేట్, ఆత్మకుర్,జగ్గసాగర్ ,బండలింగాపూర్, రాజేశ్వరరావు పేట,గ్రామాలలో వరి ధాన్యంకొనుగోలు కేంద్రాలను ఏ ఎం సి చైర్మన్ కూన గోవర్ధన్ , గ్రామ సర్పంచులు ,ఉప సర్పంచ్ లు, డి సి ఓ మనోజ్ కుమార్ , పి ఐ సి నిజాముద్దీన్ మరియు గ్రామస్తులు ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ ధాన్యాన్ని చక్కగాఅరబెట్టుకొని అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని,సెంటర్ నిర్వాకులు నిబందనల ప్రకరం కొనుగోళ్లు చేయాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ ఉమేష్, ఏ ఎం ఎం సి డైరెక్టర్ లు మనల లింగారెడ్డి, పుప్పాల గంగాధర్ పై రైతులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బూరుగుపల్లి లో వైద్య శిబిరం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 25,2026:**




భీమారం మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో శనివారం రోజున వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన బూరుగుపల్లి సర్పంచ్ ఎం. మల్లేష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్టు, ప్రజలు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని, గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, వైద్యాధికారుల సూచనలు పాటించి మెరుగైన జీవితాన్ని గడపాలని సూచించారు, కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, బూరుగుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమారాణి పాల్గొన్నారు

# ఆప్ సరైన రీతిలో నడవకనే ఈ దుస్థితి

**ఎంపిలు పార్టీ వీడడంపై అన్నాహజారే స్పందన**

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాఘవ్ చద్దాతో పాటు మరో ఆరు మంది రాజ్యసభ ఎంపీలు ఆ పార్టీని వీడిన విషయం తెలిసిందే. ఆప్‌కు గుడ్‌బై చెప్పిన ఆ ఎంపీలు బీజేపీలో చేరారు. అయితే ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త హన్నా హజారా మాట్లాడారు. ఒకవేళ ఆమ్ ఆద్మీ పార్టీ సరైన మార్గంలో పయనిస్తే, బహుశా రాఘవ్ చద్దాతో పాటు ఇతర ఎంపీలు కూడా పార్టీని వీడేవారు కాదు అని అన్నాహజారే అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ హక్కు ఉంటుందని, బహుశా ఆ ఎంపీలు ఏదైనా సమస్యను ఎదుర్కొని ఉంటారని, అందుకే వాళ్లు పార్టీ వీడినట్లు తెలుస్తోందన్నారు. మహారాష్ట్రలోని అహల్యనగర్ జిల్లాలో రిపోర్టర్లతో అన్నాహజారే మాట్లారు. అన్నాహజారేతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యనేత కేజీవ్రాల్ అవినీతి ఉద్యమం సాగించిన విషయం తెలిసిందే. ఆప్ రాజ్యసభ ఎంపీలు రాఘవ్ చద్దా, సందీప్ పతాక్.. ఢిల్లీలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి.. ఆ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. ఆప్ రాజ్యసభ సభ్యుల్లో మూడో వంతు పార్టీని వీడుతున్నట్లు చద్దా తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీలో నాయకత్వ లోపం తలెత్తిందని, ఒకవేళ ఆ పార్టీ కనుక సరైన మార్గంలో పయనిస్తే, బహుశా వాళ్లు పార్టీని వదిలి వెళ్లేవారు కాదని అన్నాహజారే అన్నారు.

# 8మంది ఫైటర్స్‌తో దీపిక యాక్షన్



తల్లయినా తగ్గేదే లేదంటూ.. 'కింగ్' సెట్స్‌లోకి అడుగుపెట్టింది దీపికా పదుకొణె. ఇటీవలే తను రెండోసారి తల్లి కాబోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఆమె సినిమాల్లో యాక్షన్ సీక్వెన్స్‌ను తగ్గిస్తారని ప్రేక్షకుల్లో కొన్ని రోజులుగా ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్పుడు వాటన్నింటికీ చెక్ పెడుతూ.. తన యాక్షన్ సీక్వెన్స్‌తో మరోసారి సినీప్రియుల్ని ఆశ్చర్యపరచడానికి సిద్ధమైందట దీపిక. ఆమె, అగ్రహీరో షారుక్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమే 'కింగ్'. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకుడు. తాజాగా ఈ సినిమాలోని ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ కోసం షారుక్‌తో కలిసి దీపిక సెట్‌లోకి అడుగుపెట్టినట్లు సమాచారం. "ఇప్పటికే ఒక సీక్వెన్స్ చిత్రీకరణ పూర్తయింది. త్వరలోనే వీరిద్దరు కలిసి ఎనిమిది మంది ఫైటర్లతో పోరాడే మరో హైపర్ సీక్వెన్స్‌ను తెరకెక్కించనున్నారు దర్శకుడు. ఇసుకలో ఈ ఫైట్‌ను చిత్రీకరించనున్నార"ని దీపిక సన్నిహిత వర్గాలు తెలిపాయి. రెడ్‌చిల్లీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబరు 24న థియేటర్లలోకి రానుంది.



# 'టాక్సిక్'లో రొమాన్స్.. యశ్ ఏమన్నారంటే!

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' . ఈ సినిమా టీజర్ విడుదలైన నాటి నుంచి చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. 'టాక్సిక్'లోని సన్నివేశాల గురించి యశ్ ఇటీవల సినిమాకాన్ వేడుకలో మాట్లాడారు. ఈ యాక్షన్ చిత్రాన్ని ఒక మహిళా దర్శకురాలు తెరకెక్కిస్తున్నందువల్ల సరికొత్తగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌పై ప్రశంసలు కురిపించారు."సాధారణంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాలు అంటే పురుష దర్శకులే బాగా చేస్తారనే భావన చాలామందిలో ఉంటుంది. కానీ, ఈ గ్యాంగ్‌స్టర్ కథను ఒక మహిళా కోణంలో చూపించడం అనేది చాలా కొత్తగా ఉంటుంది. ఇందులోని శృంగార సన్నివేశాల నుంచి యాక్షన్ సీన్స్ వరకు ప్రతి దానిలోనూ ఆమె ఆలోచనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సున్నితమైన భావాలను ఎంత హృద్యంగా చూపించారో.. యాక్షన్ సన్నివేశాలను కూడా అదే స్థాయిలో తెరకెక్కించారు. అన్నిరకాల భావోద్వేగాలను లేడీ డైరెక్టర్ ఇంత బాగా ప్రజెంట్ చేయగలరా అని ఆమెతో ప్రయాణించాకే నాకు అర్థమైంది. ఇందులోని సన్నివేశాలు గతంలో చూడనివిధంగా విభిన్నంగా ఉంటాయి. గీతూ గొప్ప రచయిత కూడా.. ఆమె నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను" అని యశ్ అన్నారు.ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. యశ్ సరసన ఐదుగురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు. కొన్ని కారణాల వల్ల జూన్ 4కు వాయిదా పడింది.





# జోడీ కుదిరిందా!

కథానాయకుడు నితిన్ కొత్త చిత్రం కోసం రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించనున్న ఈ సినిమాతో ఇద్దరు కొత్త దర్శకులు తెరకు పరిచయం కానున్నారు. ఇప్పుడీ సినిమా కోసం కథానాయికగా రితికా నాయక్‌ని రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. ఆమె గతేడాది 'మిరాయ్'తో విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం వరుణ్ తేజ్ సరసన 'కొరియన్ కనకరాజు'లో నటిస్తోంది. ఇప్పుడామెనే నితిన్‌కు జోడీగా ఖరారైనట్లు తెలుస్తోంది. ఇది వినోదాత్మకంగా సాగే ఫ్యామిలీ డ్రామా చిత్రంగా ఉంటుందని.. మే తొలి వారం నుంచి చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలిసింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

# నేను సినిమాలు ఎందుకు తీస్తున్నానో అప్పుడే అర్థమైంది



'వారణాసి'తో ప్రపంచ ఆడియన్స్‌ను మరోసారి ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు రాజమౌళి. మహేశ్ బాబు హీరోగా జక్కన్న తెరకెక్కిస్తోన్న ఈ సినిమా గ్లింప్స్‌ను తాజాగా మెక్సికోలో జరుగుతోన్న 'కామిక్‌కాన్ ఎక్స్‌పీరియన్స్ – 2026'లో ప్రదర్శించారు. ఈసందర్భంగా రాజమౌళి వీడియో ద్వారా అక్కడి ప్రేక్షకులకు సందేశమిచ్చారు. గ్లోబల్ స్థాయిలో ఆడియన్స్‌ను ఆకట్టుకునేందుకు ఆయన 'వారణాసి' అని రాసి ఉన్న టీషర్ట్ ధరించి వీడియో విడుదల చేశారు."మాయ నాగరికత అంటే నాకెంతో ఇష్టం. ఆ నిర్మాణాలపై ఆసక్తి ఎక్కువ. నేను రూపొందించిన 'బాహుబలి'లో కూడా సిటీ సెంటర్ నిర్మాణానికి చిచెన్ ఇట్జా (మెక్సికోలోని ఒక నగరం)ని స్ఫూర్తిగా తీసుకున్నాను. మీలాంటి గొప్ప వ్యక్తుల నుంచి అలాంటి నగరాల గురించి తెలుసుకొనే అవకాశం నాకు దక్కింది. నేను 25 ఏళ్ల నుంచి సినిమాలు చేస్తున్నా. మనం ఎంతో కష్టపడి తెరకెక్కించిన చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తే ఆ ఆనందం మాటల్లో చెప్పలేం. మీరంతా 'ఆర్‌ఆర్‌ఆర్'ను ఆదరించినప్పుడు నా సంతోషానికి అవధులు లేవు. 'నాటు నాటు' పాటకు ప్రపంచమంతా కాలు కదిపింది. ఆ మూమెంట్స్ చూసినప్పుడు భావోద్వేగానికి గురయ్యాను. నేను సినిమాలు ఎందుకు తీస్తున్నానో అప్పుడే అర్థమైంది" అని రాజమౌళి తెలిపారు.మెక్సికోలో జరిగిన ఈవెంట్‌కు ఎస్ఎస్ కార్తికేయ ప్రత్యక్షంగా హాజరయ్యారు. సినిమాకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు. ఇక ఈవెంట్‌లో ప్రదర్శించిన అనంతరం 'వారణాసి' బీటీఎస్ వీడియోను టీమ్ అభిమానులతో పంచుకుంటుందని అందరూ భావించారు. కానీ, వీడియో బయటకు రాకుండా చిత్రబృందం జాగ్రత్తలు తీసుకుంది.

# అక్షయ్ కుమార్తెకు వేధింపులు.. ఒకరి అరెస్ట్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ కుమార్తె సైబర్ వేధింపుల కేసులో మహారాష్ట్ర సైబర్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని మహారాష్ట్ర సైబర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ యశస్వి మీడియాతో వెల్లడించారు. తన కుమార్తె వేధింపులకు గురవుతున్నట్లు అక్షయ్ కుమారే స్వయంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. ఆమె ధైర్యంగా ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడం వల్లే నిందితుడిని పట్టుకోవడం సాధ్యమైందని అధికారులు పేర్కొన్నారు.గతేడాది అక్టోబర్‌లో ముంబయి స్టేట్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన 'సైబర్ అవేర్‌నెస్ మంత్ 2025' కార్యక్రమానికి అక్షయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సైబర్ క్రైమ్ గురించి మాట్లాడుతూ.. తమ ఇంట్లో జరిగిన ఘటనను వెల్లడించారు. తన కుమార్తె ఆన్‌లైన్‌లో గేమ్ ఆడుతున్న సమయంలో అపరిచితుడి నుంచి మెసేజ్ వచ్చిందని న్యూడ్‌ఫొటోలు పంపాలని అతడు సందేశం పంపాడని.. ఈ విషయం తన కుమార్తె ఇంట్లో చెప్పడంతో సైబర్‌క్రైమ్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించేలా సైబర్ ఎడ్యుకేషన్‌ను వీక్లీ సబ్జెక్ట్‌గా పెట్టాలని ఈసందర్భంగా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే.

# లారెన్స్ బిష్ణోయ్ డాక్యుమెంటరీని విడుదల చేయొద్దు



గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ జీవితం ఆధారంగా 'లారెన్స్ ఆఫ్ పంజాబ్' అనే డాక్యుమెంటరీ సిరీస్ రూపొందిన సంగతి తెలిసిందే. ఈ నెల 27న ఓటీటీ వేదిక జీ5లో రానుంది. తాజాగా ఈ సిరీస్ విడుదలపై కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాశాంతికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని.. దీని విడుదల నిలిపివేయాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5కి సూచించింది. ఇప్పటికే ఈ సిరీస్ విడుదలను నిషేధించాలని కోరుతూ పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా వారింగ్ పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌లో ఈ సిరీస్ గ్యాంగస్టర్‌ను గొప్పగా చూపిస్తుందని, ఇది యువతకు చెడు సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. శుక్రవారం ఈ పిటిషన్‌ను ధర్మాసనం విచారించింది. జీ5కు కేంద్రం జారీ చేసిన ఆదేశాల్ని దృష్టిలో ఉంచుకొని వారి ఫిర్యాదు పరిష్కారం అయ్యిందని.. పిటిషన్‌ను కొట్టివేసినట్లు వారింగ్ తరఫు న్యాయవాది తెలిపారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,ఏప్రిల్,26,2026

## స్కూల్ టాపర్ పూజిత కు శుభాకాంక్షలు తెలియజేసిన రామకృష్ణ





**జనసముద్రంన్యూస్, పీఏపల్లి మండలం, ఏప్రిల్ 25;**
మోడల్ స్కూల్ లో జరిగిన పరీక్షా ఫలితాల్లో 9వ తరగతి చదువుతున్న నల్గొండ జిల్లా పీఏపల్లి మండలం లోని బాలాజీనగర్ చెందిన 8వ వార్డు మెంబర్ మెగావత్ రవి నాయక్ కూతురు టాపర్ గా నిలిచింది. విషయం తెలుసుకున్న మెగావత్ రామకృష్ణ నాయక్ ఆమెకు మెమోంటో అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను స్కూల్ యాజమాన్యం శాలువాలతో సత్కరించటం జరిగింది.

## చింతలపూడి లో చలివేంద్రం ప్రారంభం







**జనసముద్రంన్యూస్, చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్25**
చింతలపూడి పట్టణంలోని ఫైర్ స్టేషన్ సెంటర్ సమీపంలో మిషన్ హోప్ స్వచ్ఛంద సంస్థ, నగర పంచాయతీ వారి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినచలివేంద్రమునుచింతలపూడిశాసనసభ్యు లు సొంగా రోషన్ కుమార్ జనసేన మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు ప్రారంభించారు.

**ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ,**
వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చలివేంద్రాల ఏర్పాటు చేపట్టడం ఎంతో అవసరమని తెలిపారు.
ఈ చలివేంద్రం ద్వారా ప్రయాణికులు, పాదచారులు, స్థానిక ప్రజలు శుద్ధమైన చల్లని తాగునీటిని పొందగలరని అన్నారు.
ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
చలివేంద్ర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని నవతేజ ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి తన సౌహార్ధత్వం చాటుకుంది.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో సిపిఐ రాష్ట్ర ఉపాధ్యాయ శిక్షణ పాల్గొన్న నిమ్మల మనోహర్

**హనుమకొండ ఏప్రిల్ 25(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన నిమ్మల మనోహర్ మాట్లాడుతూ.. సిపిఐ రాష్ట్ర ఉపాధ్యాయ తరగతులకు దళిత హక్కుల పోరాట సమితి (డి ఎస్ పి ఎస్) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు. ఈ నెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు హైదరాబాద్ నగరంలోని నాగోలు (బండ్లగూడ) ప్రాంతంలో సుమారు ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణా తరగతుల్లో వివిధ అంశాలపై ఆయన అవగాహన పొందారు. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలను క్రింది స్థాయి కార్యకర్తలకు రాజకీయ తరగతుల రూపంలో అందించనున్నట్లు ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రజాసంఘాల




నాయకులు, మేధావులు, అంబేద్కర్‌వాదులు నిమ్మల మనోహర్‌ను అభినందించారు.
తనకు ఈ రాష్ట్ర ఉపాధ్యాయ శిక్షణలో పాల్గొనే అవకాశం కల్పించిన సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి కి జిల్లా పార్టీ యంత్రాంగానికి నిమ్మల మనోహర్ విప్లవ అభినందనలు తెలిపారు.

## నూతన ప్రమాణ స్వీకారం.





**- శ్రీ మహంకాళి రామ్ మందిర్ దేవాలయంలో**
**- ముఖ్యఅతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి.**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**
**జనసముద్రం దినపత్రిక ఏప్రిల్ 25 ఉప్పల్ ఇంచార్జ్:-**
ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 లోని శ్రీ మహంకాళి రామ మందిర్ దేవాలయ నూతన కమిటీని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా బాబు రావు, సభ్యులుగా విపిన్ అగర్వాల్ ,రఘు సింగమనేని , మల్లాది రమాకాంత్ రెడ్డి ,అమర వాణి మేక , పెద్దోళ్ల విజయలక్ష్మి, రామేశ్వరం ధర్మరాజు, ఆలయ ప్రధాన అర్చకులుగా శ్రీనివాస్ చారి ప్రమాణ స్వీకారం చేశారు.
ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ప్రణీత్ గారు ,ఈఓ వెంకన్న ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి గారు,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు విజయ్ ,కంది శ్రవణ్ రెడ్డి , గణేష్ నాయక్, రమేష్ నాయక్, మురళి ముదిరాజ్,విసు , సాగ శ్రీధర్, గంగ, వాసు నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో 29న మెగా జాబ్ మేళా

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, ఏప్రిల్ 25;**



పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఆధ్వర్యంలో ఈ నెల 29-04-2026 బుధవారంనాడు నరసరావుపేటలోని ఎస్ ఎస్ & ఎన్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ డా. కృతిక శుక్ల ఈ మేళాకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరిస్తూ, పల్నాడు జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో సుమారు 30కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి. ఎస్-ఎస్సీ నుండి పీజీ వరకు చదువుకున్న 18-35 ఏళ్ల లోపు యువతీ యువకులు అర్హులు. ఎంపికైన వారికి విద్యార్హతలను బట్టి ₹12,000 నుండి ₹50,000 వరకు జీతం లభిస్తుంది. ఆసక్తి గలవారు తమ బయోడేటా, విద్యార్హత పత్రాలు, (ఆధార్ కార్డు రిడెక్టడ్) నకలు మరియు ఫోటోలతో నేరుగా హాజరుకావచ్చు. అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/ లో రిజిస్టర్ చేసుకోవాలని లేదా నేరుగా వేదిక వద్ద కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9160200652, 7702921219 నంబర్లను సంప్రదించగలరు.

## యువత సైబర్ నేరాలు, బెట్టింగ్ మాయాజాలంలో పడవద్దు

### చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు నూతనంగా వచ్చిన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్25**
ప్రస్తుత సమాజంలో యువత క్రికెట్ బుకీలు బెట్టింగులు, సోషల్ మీడియా పోస్టులతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న పరిస్థితులకు దూరంగా ఉండాలని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ సూచించారు.
సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుందని అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన యువతకు ఉద్బోధించారు
శనివారం ఉదయం స్థానిక సిఐ కార్యాలయంలో ప్రభుత్వం కొత్తగా సర్కిల్ ఇన్స్పెక్టర్కు కేటాయించిన వాహనాన్ని ప్రారంభించి అనంతరం సర్కిల్ కార్యాలయం పరిశీలించారు.



సర్కిల్ కార్యాలయంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వాతావరణం కనిపిస్తోందని మీరా రోషన్ కుమార్ స్థానిక సిఐ క్రాంతి కుమార్ ను అభినందించారు.
ప్రజల రక్షణకు నిరంతరం శ్రమించే పోలీస్ శాఖ కు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా



పిలుపునిచ్చారు
నేరాల అదుపులో పోలీసులు ఉపయోగిస్తున్న శాస్త్రీయ పరిజ్ఞానం నేర పరిశోధనకు ఎంతగానో దోహద పడుతుందని అభిప్రాయపడ్డారు.

## సగం వేసి వదిలేశారు... ప్రయాణం నరకం.. అధికారుల నిర్లక్ష్యానికి రహదారి నిదర్శనం

**- అధ్వానంగా రహదారి.... సగం పనులతో ప్రజలకు నరకం..!**
**- అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం**









**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 25**
నందవరం మండలం కనకవీడుపేట గ్రామంలోని ప్రధాన రహదారి అయినటువంటి ఎమ్మిగనూరు, కలగోట్ల, తిమ్మాపురం, టీఎస్ కూలుర్, కనకవీడు, పేట మీదుగా నాగలదిన్నె కు వెళ్లే ప్రధాన రహదారి గతంలో తిమ్మాపురం నుండి కనకవీడు, పేట మధ్యలో వరకు రహదారి వేయడం జరిగింది.. ఇది రెండు సంవత్సరాల క్రితం వేశారు, కనకవీడు, పేట మధ్యలో నుండి నాగలదిన్నె వరకు వదిలేశారు అధికారులను అడిగితే ఇక్కడి నుంచి నాగలదిన్నె వరకు వేరే కాంట్రాక్టర్ ఉన్నారు అని చెప్పడం జరిగింది. అయితే ఆ రహదారిని గత సంవత్సరం వేస్తున్నాం అని చెప్పి అది కూడా కనకవీడు మరియు పేట మధ్యలో నుంచి స్టార్ట్ చేసి పేట ఊరు దాటిన తర్వాత గంగమ్మ గుడి సమీపంలో దాకా వేశారు, తర్వాత గుడివాయివంక సమీపంలో నుండి నాగలదిన్నె వరకు రహదారి వేశారు ఐతే గంగమ్మ గుడి సమీపంలో నుండి గుడివాయివంక వరకు సుమారుగా మూడు కిలోమీటర్ల మేర వదిలేశారు.
ఈ మొత్తం రహదారి వేయడంలో సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు..
పనులు మొదలు పెట్టినప్పుడు రోడ్డు వేస్తున్నారని చెప్పి ఆనందపడ్డాం. కానీ ఇప్పుడేమో సగం వేసి వదిలేసిన ఈ రహదారి వల్ల నరకం చూస్తున్నాం. నెలల తరబడి రహదారి సగం లోనే నిలిచిపోవడంతో స్కూల్ పిల్లలు, రైతులు, రోగులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఇదే రహదారి గుండా ఎడతెరిపి లేకుండా ఇసుక ట్రాక్టర్లు, ఇసుక టిప్పర్లు అధికంగా తిరగడంతో రహదారి మరింత గుంతల మయంగా మారింది. ఈ రహదారి వల్ల తరచూ చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాకాలం వస్తే ఈ రహదారి మొత్తం గతుకులు,గుంతల మయంగా మారి ప్రయాణం నరకంగా మారుతుంది. వేసవి కాలంలో ఈ రహదారి వల్ల దుమ్ము ,ధూళితో వాహనదారులు, స్థానిక నివాసితులు అనారోగ్యల బారిన పడుతున్నారు.
ఈ విషయంపై సంబంధిత ( R K B) ఆర్ అండ్ బి అధికారులను సంప్రదించగా నిధుల కొరత, సంబంధిత కాంట్రాక్టర్ల నిర్లక్ష్యము వలన పనులు ఆగిపోయాయి అని త్వరలోనే రహదారి పనులు పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కానీ ఆ త్వరలో ఎప్పటికీ రావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..
కనీసంఇప్పటికైనాప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులు , ఆర్ అండ్ బి అధికారులు, స్పందించి ఆగిపోయిన రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు...

## దొనకొండకు సాగర్ నీళ్లు కరువాయే

**దొనకొండ ఏప్రిల్ 25 జన సముద్రం :**
మండల కేంద్రంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా దొనకొండ లోని ఎంపీడీవో ఆఫీసు నందు, మరియు దొనకొండ పంచాయత్ ఆఫీస్ లో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ గ్రామ సభలో దోనకొండ మండల సిపిఎం కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ దొనకొండ ప్రాంతంలో సుమారుగా ఇప్పటికీ నెల రోజుల నుండి సాగర్ నీళ్లు రావడం లేదు.
పశ్చిమ ప్రకాశం జిల్లాలో ఫ్లోరిన్ అధికంగా ఉన్నదని ఫ్లోరిన్ నీరు ప్రజలకు అనేక రకాల జబ్బులు వస్తాయని ఉద్దేశంతో నెదర్లాండ్ ప్రభుత్వం ఎన్ఎస్పి నీటి స్కీము లో భాగంగా మన దొనకొండ మండలానికి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అయితే దొనకొండ చుట్టుపక్క గ్రామాలతో సహా సుమారుగా నెల రోజుల నుండి సాగర్ త్రాగు నీరు నీళ్లు రావటం లేదు. మొత్తం నాలుగు నెలలు గాను ఒక సారి మాత్రమే నీరు వచ్చింది. అయితే ఈరోజు గ్రామ సభలో సాగర్ నీరు గురించి నీళ్ల గురించి దొనకొండ ఎంపీడీవో , ఈ ఆర్ డి
అయినా అధికారులు ను అడగగా కొత్తపైపులు వేస్తున్నామని,రిపేర్ చేస్తున్నామని, కాంట్రాక్టర్ ని అడిగితే బిల్లులు రావడం లేదని చెబుతున్నాడని, దొనకొండలో ఉన్నటువంటి నీటి అక్రమ కనెక్షన్లు తొలగించిన తర్వాత నీరు ఇస్తామని, పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయం గాట్యాంకర్లతో మంచినీటిని పంపిణీ చేయమని అడగ్గా, ట్యాంకర్లతో నీటిని పంపించే విధానం మాకు లేదని అధికారులు చెప్పడం జరిగింది. ఏ కాడికి అధికారులు ప్రజలను మభ్య పెట్టే మాటలు చెబుతున్నారే తప్ప మంచినీరు దొనకొండ ప్రజలకు ఇచ్చే విధంగా లేరని తెలుస్తుంది.
దొనకొండ ప్రాంతంలో మంచినీరు కోసం ప్రజలు అల్లాడుతున్నారు. ప్రజా ప్రతినిధులు పాలకులు అధికారులు కాంట్రాక్ట్ అయిన గుత్తేదారికి కొమ్ముకాస్తున్నారు. ఈరోజు మహిళలు కూలి పనికి పోయి మిరపకోతకి వెళ్తే వారికిచ్చే కూలి రోజువారి 250 రూపాయలు ఆ 250లోనే రోజుకు50




రూపాయలు బబ్బులు త్రాగు నీరు నీటి నీ కొనుక్కోవాల్సి వస్తుంది ఎన్ఎస్పి సాగర్ త్రాగునీరు త్వరగా ఇవ్వకపోతే సిపిఎం పార్టీగా ప్రజలను సాగరు మంచినీటి కోసం సమీకరించి సాగర్ నీరు వచ్చేవరకు ఉద్యమిస్తామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, మండల వ్యవసాయ కార్మిక అధ్యక్షులు కుందుర్తి చిన్న నరసింహులు, సిఐటియు నాయకులు కురవాడి రామయ్య పాల్గొన్నారు.

## మలేరియా జ్వరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 25:**
మలేరియా జ్వరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ సి. భావన డాక్టర్ పి అరుణ జ్యోతి ప్రజలకు పిలుపునిచ్చారు
మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ సి. భావన,డాక్టర్ పి.అరుణజ్యోతి ఆధ్వర్యంలో మలేరియా గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.డాక్టర్ భావన మాట్లాడుతు ప్రతి జ్వరం మలేరియా గానే భావించి ఆసుపత్రిలొ రక్త పరీక్షలు చేపించుకొని మలేరియా అని నిర్ధారణ అయితే చికిత్స తీసుకోవాలని సూచించారు.
అలాగే వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలతొ,సిబ్బందితొ ప్రమాణం చేపించడం జరిగింది.డాక్టర్ అరుణజ్యోతి మాట్లాడుతు ప్రజలు దోమతెరలలోనే నిద్రించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,నీటి నిల్వలు లేకుండా సూచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలొ ఎంపి



హెచ్ ఇ ఒ రాధాకృష్ణా రెడ్డి,పి హెచ్ ఎన్ వెంకటసుబ్బమ్మ,సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి,నర్సింగ్ ఆఫీసర్ శ్రావణి,ఫార్మాసిస్ట్ అరుణ కుమారి,ల్యాబ్ టెక్నీషియన్ వెంకటరాజ్ కుమార్,స్త్రీ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కీ"శే"ఊటుకూరి నరసింహారావు జ్ఞాపకార్థం జరిగిన అన్నప్రసాద భోజనాలు పంపిణీ

**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 25:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలుగా కీర్తిశేషులు ఊటుకూరి నరసింహారావు జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు ఊటుకూరి వెంకాయమ్మ కుమారుడు ఊటుకూరి రాము ధర్మపత్ని విజయలక్ష్మి మనవరాళ్లు లక్ష్మీ నితీష, లక్ష్మీ తేజశ్రీ మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు.



ఊటుకూరి రాము మాట్లాడుతూ అన్ని దానాల్లో మిన్న అన్నదాన కార్యక్రమం మనిషి ఆకలి తీర్చటం ఒక మంచి కార్యక్రమం అని ఇటువంటి కార్యక్రమాలకు అందరూ ముందుకు రావాలని తెలిపారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళ కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, కోట వరలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, ఊటుకూరి వాణి, గుండా ప్రసన్న, కోటా పాండు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో మారుమోగిన 'చిన్న వెంకన్న క్షేత్రం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఏప్రిల్ 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్షేత్ర పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి.

భక్తుల రద్దీ కారణంగా తూర్పు రాజగోపురం, అనివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌లు కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ప్రసాదం కౌంటర్లు, కళ్యాణ కట్ట , ఉచిత ప్రసాద వితరణ కేంద్రాల వద్ద భక్తుల రద్దీ పెరిగింది.

వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం కల్పించారు.

క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు సిబ్బంది ఎప్పటికప్పుడు త్రాగునీరు అందజేశారు.

నిత్య అన్నదాన పథకంలో వేలాదిమంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయంలో జరిగిన శ్రీవారి నిత్య కల్యాణంలో 104 జంటలు పాల్గొన్నారు.ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. త్రినాథరావు అన్ని విభాగాలను పర్యవేక్షించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.

## ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్లు కు ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 25:**

ఒంటిమిట్ట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లను శనివారం ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల కూచిందిన సీనియర్ నాయకులు కలిసి ఘన స్వాగతం పలికారు. రాజంపేట నియోజవర్గ సీనియర్ నేత ఒంటిమిట్ట మండల టిడిపి నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య రెండు మండలాలకు చెందిన నాయకులను సిఐ కి పరిచయం చేయడం జరిగింది. తన పరిధిలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తానని ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు నాయకులకు తెలుపడం జరిగింది. రాజంపేట కోడూరు చిట్వేలి తదితర ప్రాంతంలో చాలా కాలం పాటు పనిచేయడం జరిగిందని, ఒంటిమిట్టలో కూడా ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందిస్తానని సీఐ సందర్భంగా నాయకులకు తెలుపడం జరిగింది.



ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లను శాలువాలు కప్పి గజమాల వేసి నాయకులు సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు మామిళ్ళ ఈశ్వరయ్య ఉన్నం కిరణ్ స్వామి, మౌలాలి, సిద్దోటం మండల సీనియర్ నాయకులు మాజీ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య, చల పాటి చంద్ర, రామ్మోహన్ నాయుడు సుధా మురళి, యువ నాయకులుఆడిటర్ పుత్త శివానంద రాయల్ మఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల శ్రీవారి కళ్యాణోత్సవాలకు వైభవంగా ఏర్పాట్లు

- **ఏప్రిల్ 30న స్వామి వారి తిరు కళ్యాణం, నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం,నూతన క్యూ కాంప్లెక్స్, ప్రారంభోత్సవం.**
- **ముఖ్య అతిథులుగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.**
- **ఆహ్వాన పత్రికలు అందజేసిన ఆలయ ఈవో వి. త్రినాథరావు.**



**జన సముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా ఏప్రిల్ 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వైశాఖ మాస తిరు కళ్యాణోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులను ఆహ్వానిస్తూ ఆలయ ఈవో వి. త్రినాథరావు శనివారం ఆహ్వాన పత్రికలను అందజేశారు.

ఏప్రిల్ 30వ తేదీన జరగనున్న స్వామి వారి కళ్యాణం , నూతన పాలక మండలి సభ్యులు ప్రమాణస్వీకారం, సందర్భంగా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎం. హరి జవహర్ లాల్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు.

ఈవో త్రినాథరావు వారిని మర్యాదపూర్వకంగా కలిసి , శాలువా కప్పి సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలను అందజేసి, ఉత్సవాల ఏర్పాట్ల గురించి వివరించారు. వీటితోపాటు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా వారిని కోరారు.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

## ఏపీఆర్జేసీ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి : ప్రజా సంఘాలు

- **ప్రిన్సిపల్ నూతక్కి సరోజినీ నిర్లక్ష్య వైఖరితో కళాశాల అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా వైఫల్యం**
- **కళాశాలలో జరిగిన ఘర్షణలో విద్యార్థులకు జరగరానిది జరిగితే బాధ్యులెవరు**
- **కళాశాలలో దిగజారిపోయిన ఇంటర్ ఫలితాలు**
- **ప్రిన్సిపల్, అధ్యాపకులపై ఉన్నతాధికారులు చర్యలు**
- **తీసుకోకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి**
- **ప్రిన్సిపల్ సరోజినీ పవర్, పలుకుబడి ఏమైనా పని చేశాయా!**
- **మీడియా సమావేశంలో ప్రజాసంఘాల ఆగ్రహం**

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 25 :**

పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ లోని ఏపీఆర్జేసీ ప్రిన్సిపాల్ నూతక్కి సరోజిని, ఏటీపీ, అధ్యాపకులపై ఆ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ అండ్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు డిమాండ్ చేశారు. శనివారం మాచర్ల పట్టణంలోని వారి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎంతో చరిత్ర కలిగిన సాగర్ ఏపీఆర్జేసీలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలు అత్యంత దారుణంగా ఉన్నాయన్నారు. దాదాపు 41 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో ఫెయిల్ అయ్యారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా



కళాశాలకు అత్యంత దారుణమైన ఫలితాలు రావడం శోచనీయమన్నారు. ఇలాంటి దారుణమైన ఫలితాలు రావడానికి ప్రధాన కారణం ఈ సంవత్సరం ఫిబ్రవరి 9వ తేదీన కళాశాలలో సైన్స్, ఆర్ట్స్ విద్యార్థుల మధ్య జరిగిన గ్యాంగ్ వారే కారణమన్నారు.

కళాశాలలో విద్యార్థులు విద్యనభ్యసించాల్సి పోయి రెండు వర్గాలుగా విడిపోయి అర్ధరాత్రి వేళ సినీ ఫక్కీలో గ్యాంగ్ వార్ కు తలపడడం కళాశాలలో ఒక యుద్ధ వాతావరణం సృష్టించడం సిగ్గుచేటన్నారు. ఈ ఘర్షణలో విద్యార్థులకు జరగరానిది జరిగితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నించారు. దీనంతటికీ ప్రధాన కారణం కళాశాల ప్రిన్సిపల్ నూతక్కి సరోజినీ, ఏటీపీ జయప్రకాష్, ఇతర అధ్యాపకుల వైఫల్యమేనన్నారు. కళాశాలలో ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా వైఫల్యం చెందడంతో విద్యార్థులు చదువును విస్మరించి ఇతరత్రా కార్యకలాపాలపై దృష్టి సారించారని మండిపడ్డారు. అయితే ఈ ఘటనపై ఆ శాఖ ఉన్నతాధికారులు ఘటన అనంతరం వచ్చి క్షేత్రస్థాయిలో విచారణ చేసి వెళ్లడం గమనార్హం అన్నారు. కానీ వచ్చారు వెళ్లారు అన్న నానుడి ప్రకారంగా ఆ శాఖ అధికారుల పర్యవేక్షణ ఉందే తప్ప వైఫల్యం చెందిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఇతరులపై ఇప్పటివరకు శాఖా పరమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రిన్సిపాల్ సరోజినీ పవర్, పలుకుబడి ఇంకేమైనా ఆమ్యామ్యాలు ఆ శాఖపై పనిచేశాయా అనే పలు అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన కళాశాలలో ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్వేర్లు చదువుకొని నేడు ఉన్నత స్థాయిలలో ఉండగా ప్రస్తుతం ఆ కళాశాల దుస్థితి ఆగమ్యగోచరంగా ఉందన్నారు. అయితే కళాశాలలో విద్యార్థులు చేరేందుకు మక్కువ చూపకపోగా ఉన్న విద్యార్థులు కూడా వెళ్లి పోదామా అన్న ఆలోచనలో ఉన్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. తక్షణమే ఆ శాఖ ఉన్నతాధికారులు కళాశాలను సందర్శించి కళాశాల పేరు,ప్రఖ్యాతులను దిగజార్చిన ప్రిన్సిపాల్, ఏటీపీ, ఇతరులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల తాము కళాశాలలో జరిగిన సంఘటనపై, వైఫల్యం పై సీఎం చంద్రబాబు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, హ్యూమన్ రైట్స్ కమిషనర్ కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా ఉద్యమిస్తామన్నారు.

## డీజిల్ కొరతతో కొట్టు మిట్లాడుతున్న వినియోగదారులు

**భీమవరం ఏప్రిల్ 25 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

జిల్లా కేంద్రమైన భీమవరం లో డీజిల్ కొరత తారా స్థాయికి చేరింది నిన్న ఉదయం నుంచి కొన్ని బంకుల్లో డీజిల్ నో స్టాక్ బోర్డులో దర్శనం ఇవ్వడంతో కొద్దో గొప్పో స్టాక్ ఉన్న బంకులు వద్ద వాహనదారులు ఆక్వా రైతులు బారులు తీరారు. అవసరానికి తగినంత నిల్వలు లేకపోవడం దీనికి ప్రధాన కారణం అని రైతులు చెబుతున్నారు. ఇదే కొనసాగితే ఆక్వా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతారని వేసవి సీజన్ కనుక వనామి సాగు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో డీజిల్ కొరత ఆక్వా రైతుల నెత్తిపై పిడుగుల తయారయిందని వాపోతున్నారు.





డీజిల్ కొరత అటు వాహనదారులకు సైతం నిద్ర లేకుండా చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. డీజిల్ కొరతతోఆటోలద్వారా ప్రయాణించి ప్రయాణికులకు ఏర్పడింది. జిల్లాలో చెలరేగిపోతున్న మట్టి మాఫియా కు డీజిల్ కొరత ఒక ఎదురుదెబ్బ అని చెప్పుకోవచ్చు డీజిల్ కొరత కొనసాగితే మట్టి మాఫియా కు బ్రేక్ పడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. జిల్లా కేంద్రం భీమవరం తో పాటు పాలకొల్లు నరసాపురం ఆకివీడు మొగల్తూరు తాడేపల్లిగూడెం తణుకు పరిసర ప్రాంతాల్లో పెట్రోల్ కొరత కొనసాగుతుందని సంబంధిత అధికారులు స్పందించి డీజిల్ కొరతను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## మహిళా జాతిని కాపాడుకుందాం. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుబ్బలక్ష్మి

**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్,ఏప్రిల్ 25:**

రోజురోజుకు తగ్గిపోతున్న మహిళా నిష్పత్తిని పెంచుకునేందుకు మహిళలే నడుము కట్టాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుబ్బలక్ష్మి పిలుపునిచ్చారు.

అనంతపురం జేఎన్టీయూ వద్దనున్న కె ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంనకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ అనాదికాలంగా అణిచివేతకు గురవుతున్న మహిళల కు రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా లింగ వివక్ష రూపుమాపడానికి మహిళలు నడుము కట్టాలని కోరారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ప్రపంచంలో మన భారతదేశంలోనే ఉందని సమాన హక్కులు సమానాధికారాలు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా లింగ వివక్ష నిర్మూలించ బడుతుందని తెలిపారు. మరి ముఖ్యంగా బాల్యవివాహాల వల్ల కూడా విద్య అవకాశాలు నిలిచిపోవడమే కాక మాతృ శిశు మరణాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు.

కుటుంబానికి మూల స్తంభమైన ఇల్లాలు ఆరోగ్యం చెనిస్తే కుటుంబ ఆరోగ్యమే నశిస్తుందన్నారు. అందువల్ల విద్యార్థులు ఇప్పటినుండే చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతేగాక తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గర్భస్థ శిశు లింగ నిర్ధారణ



మరియు బాల్యవివాహాల చర్యల పట్ల అప్రమత్తంగా ఉండి వారిని కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లి ఆరోగ్యం కాపాడేందుకు ఆమె శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే కచ్చితంగా 21 సంవత్సరం నిండిన తర్వాత ఆడపిల్లలకు వివాహం చేయాలని బాల్యవివాహాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన కూడా చట్టం ఉందని ఆమె హెచ్చరించారు. 2030 నాటికి భారతదేశాన్ని బాల్యవివాహాల నిర్మూల లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చదువుకు ప్రాధాన్యత అందిస్తే బాల్యవివాహాలు నిర్వహించుటకు అవకాశం ఉంటుందన్నారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు ప్రాణనష్టాలు కూడా జరిగే ప్రమాదం ఉందన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడంతో పాటు వ్యక్తిగత వికాసం దెబ్బతింటుందని విద్యార్థులకు హితువు పలికారు. పేదరికం కుటుంబ సమస్యలు మరియు గృహహింస తదితరు లాంటి సామాజిక ఆర్థిక ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు.

అనంతరం డెమో నాగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ ఆదేశం మేరకు జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీలు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం యొక్క ప్రాధాన్యత, అలాగే బాల్యవివాహాలు, డ్రగ్స్ వల్ల కలిగే వల్ల జరిగే అనర్థాలను ను గుర్తించి సాటి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథలాజిస్ట్ డా. భవాని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మీడియా మాస్ అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, హెచ్ ఇ ఓ గంగాధర్ , డిప్యూటీ హెచ్ఈఓ వేణుగోపాల్, మానిటరింగ్ కన్సల్టెంట్ ఆషారాణి, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ మాధవి, కేఎస్ఎన్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ నీరజ, రెడ్స్ భానుజా ఎల్ పి ఓ ఐ సి డి ఎస్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమలు నివారించుదాం వ్యాధులను తరిమికొడదాం:- జయరామయ్య

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25**

దోమలను నివారించి వ్యాధులను తరిమికొట్టాలని మలేరియా సబ్బు యూనిట్ ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు మలేరియా దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో వైద్య సిబ్బందిచే ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వలన డెంగు మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రభులే అవకాశాలు ఉన్నాయని ప్రతి ఇంటి పరిసరాలను ఒక్కరూ పరిసరాలను పరిశు భ్రత చేసుకుంటే దోమలను నివారించవచ్చు అన్నారు అంతే కాకుండా ప్రతి ఫ్రైడే డ్రైడేగ పాటించి బాత్రూంలోని తొట్లలో నీరును తీసివేసి తొట్టెలు ఆరబెట్టాలన్నారు జ్వరం వచ్చిన వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్త నమూనాలు



సేకరించాలన్నారు ప్రజారోగ్యానికి దోమలు ప్రధాన శత్రువులు అన్నారు రాత్రి వేళల్లో ఇండ్లలో వేపాకు పొగ వేసుకోవాలన్నారు బాత్రూంలోని తొట్లపై మూతలు పెట్టాలన్నారు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎన్ డి షఫినాయక్ బీసీ సంఘం జిల్లా ఉపా ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్ ఎంపీహెచ్ఈఓ దానం హెల్త్ సూపర్వైజర్లు రాజేంద్రప్రసాద్ టిబి సూపర్వైజర్ హరి పంచాయతీ సెక్రెటరీ సుబ్బారెడ్డి సాదుల్ల వైద్య ఆరోగ్య సిబ్బంది

# ఈనెల 26వ తేదీన సెన్సస్ 5K రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- ఆదివారం ఉదయం 06:30 గంటల నుంచి "సెన్సస్ 5K రన్"ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రారంభం**
**- విద్యార్థులు, యువత, జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు అందరూ ఉత్సాహంగా పాల్గొనాలి**
**- జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ఓ.ఆనంద్**



**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ ఏప్రిల్ 25**

జనగణన (జవఅంబం) కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన పట్ల ప్రజలలో అవగాహన మరియు బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈనెల 26వ తేదీన "సెన్సస్ 5K రన్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, "సెన్సస్ 5ఖ రన్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. జనగణన (జవఅంబం) కార్యక్రమంలో భాగంగా 16-04-2026 నుండి 30-04-2026 వరకు స్వీయ గణన నిర్వహించడం జరుగుతోందని, ఈ స్వీయ గణన పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు "సెన్సస్ 5ఖ రన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ఈ"సెన్సస్SK రన్" కార్యక్రమం 26-04-2026న ఉదయం 06:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ రన్ నగరంలోని ప్రధాన వీధుల మీదుగా 5 కిలోమీటర్ల దూరం వరకు కొనసాగుతుందన్నారు.

ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రారంభమై టవర్ క్లాక్, కోర్ట్ రోడ్, సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి, సప్తగిరి సర్కిల్, రాజు రోడ్, శ్రీకంఠం సర్కిల్, RTC బస్టాండ్, చంద్ర హాస్పిటల్ రోడ్, రైల్వే స్టేషన్ మీదుగా అన్నా కాంటీన్ వరకు వెళ్లి తిరిగి ఆర్ట్స్ కళాశాల వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు అందరూ ఉత్సాహంగా పాల్గొని "సెన్సస్ 5K రన్" కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ముస్తాబైన చినవెంకన్న క్షేత్రం.. నేడు పెళ్లి కుమారుడిగా దర్శనమివ్వనున్న స్వామివారు.

**జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 25**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి వార్షిక వైశాఖ మాస బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. నేటి నుండి వచ్చే నెల 3వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరిగే ఈ ఉత్సవాల కోసం ఆలయ యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. విద్యుత్‌దీపాలఅలంకరణలతోక్షేత్రం దేదీప్యమానంగా వెలిగిపోతోంది

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ స్వామివారు వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

ఏప్రిల్ 26: ఉదయం స్వామివారిని పెళ్లి కుమారుడిని చేసే వేడుకతో ఉత్సవాలు ప్రారంభం ఏప్రిల్ 30 న భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే శ్రీవారి తిరుకళ్యాణ మహోత్సవం రాత్రి 8 గంటలకు జరగనుంది. అనంతరం వెండి గరుడ వాహనంపై





స్వామివారు ఊరేగనున్నారు.మే 1న రాత్రి 8 గంటలకు క్షేత్ర పురవీధుల్లో కన్నుల పండువగా రథోత్సవం నిర్వహించనున్నారు.

భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉత్సవాల దృష్ట్యా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రత్యేక క్యూ కాంప్లెక్స్‌లను నిర్మించారు. అలాగే, ప్రతిరోజూ సాయంత్రం కళాతోరణం వేదికపై నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించనున్నాయి.

వాహన సేవలను తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో వి. త్రినాథరావు తెలిపారు.

ఏడు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని భక్తులను ఈవో కోరారు.

# ఏపీ బీజేఏ ఏలూరు జిల్లా జాయింట్ సెక్రెటరీగా వి. పెద్దిరాజు ఎన్నిక





**జన సముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా ఏప్రిల్ 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీ బీజేఏ) ఎలక్ట్రానిక్ మీడియా ఏలూరు జిల్లా జాయింట్ సెక్రెటరీగా వి. పెద్దిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ద్వారకాతిరుమలలో ప్రైమ్ 9 ఛానల్ ప్రతినిధిగా పనిచేస్తున్న ఆయనను శనివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఏలూరులో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఏపీ బీజేఏ జిల్లా కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఏపీ బీజేఏ జిల్లా అధ్యక్షులు పి. నారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాలశౌరి చేతుల మీదుగా పెద్దిరాజు నియామక పత్రాన్ని అందుకున్నారు.

**ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ...**

తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జబీర్, హరీష్ మాట్లాడుతూ పెద్దిరాజు నియామకం కమిటీకి కొత్త ఉత్సాహాన్నిస్తుందని అభిప్రాయపడ్డారు.

జర్నలిస్టులు ఐక్యమత్యంతో సమస్యలపై పోరాడాలని బాలశౌరి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ బీజేఏ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు సోమశేఖర్, ఎలక్ట్రానిక్ మీడియా ఫెడరేషన్ కమిటీ సభ్యులు కళ్యాణ్, వెంకట్రావుతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొని పెద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా అవ్వారి భవనారాయణ వారి 32వ వర్ధంతి

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట,**
**పల్నాడు జిల్లా, ఏప్రిల్ 25;**

నరసరావుపేట పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులు అమ్మవారి భవన్నారాయణ 32వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి యూనియన్ జనరల్ సెక్రెటరీ ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ..

భవన్నారాయణ, తోట పిచ్చయ్య, సిహెచ్ఎల్ కాంతారావు, ఎం.దుర్గాప్రసాద్, కే.జీవరత్నం తదితరులు నాగార్జునసాగర్ కుడికాలువ లో ఉన్నటువంటి ఎన్ఎంఆర్ లందరినీ పర్మినెంట్ చేసిన





ఘనత వారికే దక్కుతుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇప్పించడంలో యూనియన్ తరపునసఫలీకృతంఅయ్యారని,ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను తక్షణమే భర్తీ చేసి శాశ్వత పోస్టులను మంజూరు చేయాలి. ఎన్ఎస్పి కాలనీలలో ఖాళీగా ఉన్న స్థలాలను కార్మికులకు కేటాయించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవాకం సత్యనారాయణ రాజు, కే. నిరీక్షణ రావు, స్వామి, కంబాల శ్రీనివాసరావు, సుబ్బలక్ష్మి ,సుబ్బమ్మ, పెరుమాల శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు,జానీ,సిహెచ్.

నాగేశ్వరావు,నందిగామ అంజయ్య, దుర్గి బ్రహ్మయ్య, జమ్మలమూడి వెంకటేశ్వర్లు, రమేష్, రుక్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో హౌసింగ్ నిర్మిత కేంద్రం కబ్జా

**- కబ్జా స్థలంలో యదేచ్ఛగా అక్రమ షెడ్లు ఇళ్ల నిర్మాణాలు**
**- బసినికొండ సచివాలయంకు ఆనుకునే నిర్మిత కేంద్రాన్ని యదేచ్ఛగా కబ్జా చేస్తున్నా కళ్ళు మూసుకుని ఉన్న రెవెన్యూ అధికారులు**



జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఏప్రిల్ 25:-

అన్నమయ్య జిల్లా, మదనపల్లె బసినికొండలో హౌసింగ్ అధికారులకు ప్రభుత్వం కేటాయించిన నిర్మిత కేంద్రాన్ని స్థానికులు ఆక్రమించారు. ఆక్రమిత స్థలాల్లో అక్రమంగా ఇల్లు, షెడ్లు నిర్మించి నిర్మిత కేంద్రాన్ని యదేచ్ఛగా కబ్జా చేశారు. ఇన్నాళ్లు ప్రభుత్వ స్థలాలనే కబ్జా చేస్తున్న కొందరు కబ్జారాయుళ్ల ఇప్పుడు ఏకంగా హౌసింగ్ స్థలాన్ని కూడా వదలడం లేదు. మదనపల్లెను జిల్లాగా ప్రకటించినప్పటి నుంచి కొందరు నాయకుల పేరు చెప్పుకుని కబ్జాల పర్వం కొనసాగిస్తున్నారనే విమర్శలు జోరందుకున్నాయి. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ స్పందిస్తారో లేదో వేచి

# అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా చేపలహరి

**- గంగపుత్ర కమిటీ హాల్ నందు బెస్త సేవా సంఘ కమిటీ సమావేశం**
**- ఏకగ్రీవంగా చేపలహరి నిన్నుకున్న కమిటీ**



**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ ఏప్రిల్ 25**

అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం కమిటీ అధ్యక్షుడిగా చేపలహరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం కమిటీ సభ్యుల సమావేశం ఆదర్శనగర్ లోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్ నందు బెస్త సంఘం గౌరవ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, ఎం జి టి చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం కమిటీ మూడున్నర సంవత్సరాల కాలం పూర్తయిన సందర్భంగా పాత కమిటీని మరియు నియోజకవర్గాల కమిటీలను పూర్తిగా రద్దు చేసినట్లు కమిటీ పేర్కొంది. నూతన కమిటీని ఈనెల 27వ తేదీన అనంతపురం గంగపుత్ర కమ్యూనిటీ హాల్ నందు ఎన్నుకోనున్నట్లు తెలిపారు. బెస్త సేవా సంఘం నూతన జిల్లా అధ్యక్షుడిగా చేపలహరిని ఎన్నుకున్నారు. తనకు అవకాశం కల్పించిన బెస్త సంఘం కమిటీకి, పెద్దలకు చేపల హరి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించినందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తానని చేపల హరి తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లాలోని కమిటీ సభ్యులు, బెస్త సోదర సోదరీమణులు, బెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్లు పవన్ కుమార్, మనోహర్, చేపల హరి తదితరులు పాల్గొన్నారు.

# కస్సముద్రం గ్రామానికి చెందిన వ్యక్తి అనుమానస్పద మృతి



**జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 25**

శ్రీ సత్య సాయి జిల్లా, అమడగూరు మండలం కసముద్రం పంచాయతీ కసముద్రం గ్రామానికి చెందిన మాతంగి.శ్రీనివాసులు(45) తండ్రి మాతంగి.గంగులప్ప అను వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. మృతుడు గురువారం అర్ధరాత్రి అందరూ నిద్రపోతున్న సమయంలో ఎవ్వరికీ చెప్పకుండా వెళ్లిపోయి కనబడలేదు అని కుటుంబ సభ్యులుతెలియచేశారు చివరికి ఇలా చూస్తామని అనుకోలేదని కన్నీరుమున్నీరు అయ్యారు.శనివారం నాడు ఉదయం గ్యాది.కదిరప్ప(మాజీ డీలర్)వ్యవసాయ బోరు వద్ద విగతజీవిగా పడి ఉండటం చూసి పోలీసులకు సమాచారం అందించాడు.అయితే అప్పటికే శ్రీనివాసులు మృతి చెందాడని పోలీసులు గుర్తించారు.మృతునికి భార్య,ఒక కొడుకు సంతానం కలరు.పోలీసులు పోస్టు మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్సు ద్వారా తరలించారు.కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు యస్ఐ గోపాలకృష్ణ తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలున్నదే ప్రభుత్వ లక్ష్యం
# డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ

**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ ఏప్రిల్ 25**



అనంతపురం జిల్లా ప్రధాన కేంద్రంలోని ప్రశాంతి జిల్లా సమైక్య కార్యాలయం నందు శనివారం వివిధ ఉత్పత్తుల తయారు చేస్తున్న స్వయం సహాయక సభ్యులకు2రోజుల పాటు 31 మండలాల నుండి వచ్చిన సుమారు 85 మందికి పై అంశం గురించి శిక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేస్తున్నాయని అర్హులందరు కూడా పథకాల ద్వారా లబ్ధి పొంది ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలు తయారు చేస్తున్న ఆహార ఉత్పత్తులు మరియు వస్తువులు బ్రాండింగ్ మరియు ప్యాకింగ్ పై శ్రద్ధ వహించి వ్యాపారం చేసుకోవడం వల్ల ఎక్కువ మొత్తంలో లాభాలు గడించడానికి అవకాశం ఉందని తెలిపారు.

ప్రత్యేక ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న విశాఖపట్నం ఐ ఐ పి మదన్ మాట్లాడుతూజిల్లాలో మొట్టమొదటి సారిగా 2 రోజులు పాటు మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టినందుకు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం మహిళల సాధికారతపై రూపొందించిన వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో డి పి ఎం గంగాధర్, ఇండస్ట్రీ ఐ పి ఓ భువనేశ్వరి, రుక్మిణి ఎ పి ఎం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రపంచ మలేరియా దినోత్సవం' సందర్భంగా అవగాహన ర్యాలీ



**తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 25/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎమ్. శైలజ రాణి ఆధ్వర్యంలో శనివారం 'ప్రపంచ మలేరియా దినోత్సవం' నిర్వహించారు.

ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ ప్లాస్మోడియం క్రిమి వల్ల, ఆడ ఎనాఫిలిస్ దోమల ద్వారా మలేరియా వ్యాపిస్తుందని తెలిపారు. అలాగే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చని సూచించారు. మలేరియా పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని, లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్స పొందాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వై.ఎస్.రాయుడు, పీహెచ్ఎన్ ఆదిలక్ష్మి, సూపర్వైజర్ సుధాకర్, ఫార్మసీ ఆఫీసర్ నగేష్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో ఈనెల 29న మెగా జాబ్ మేళా



పల్నాడు జిల్లా కలెక్టర్,కృతిక శుక్లా

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, ఏప్రిల్ 2 :**

పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో ఈ నెల 29-04-2026 బుధవారంనాడు నరసరావుపేటలోని ఎస్ ఎస్ & ఎన్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ డా. కృతిక శుక్ల ఈ మేళాకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరిస్తూ, పల్నాడు జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ మేళాలో సుమారు 30కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి. ఎస్ఎస్-సీ నుండి పీజీ వరకు చదువుకున్న 18-35 ఏళ్ల లోపు యువతీ యువకులు అర్హులు. ఎంపికైన వారికి విద్యార్హతలను బట్టి ₹12,000 నుండి 50,000 వరకు జీతంతో ధ లభిస్తుంది. ఆసక్తి గలవారు తమ బయోడేటా, విద్యార్హత పత్రాలు, (ఆధార్ కార్డు రిడెక్టడ్) నకలు మరియు ఫోటోలతో నేరుగా హాజరుకావచ్చు. అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/ లో రిజిస్టర్ చేసుకోవాలని లేదా నేరుగా వేదిక వద్ద కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9160200652, 7702921219 నంబర్లను సంప్రదించగలరు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

ఆదివారం ,ఏప్రిల్,26,2026

# ఒంటిమిట్ట దళిత యువకుని దాడి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 25:**
ఒంటిమిట్ట దళిత యువకుడు హర్షవర్ధన్ దాడి కేసులో శనివారం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఒంటిమిట్ట ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో Cr.No. 24/2026 U/s 109 R/w 3(5) BNS and Sec 3(1)(r)(S) & 3(2)(V) of SC`ST POA Act కేసులోని నిందితులను ఈ దినం అనగా తేదీ 25.04.2026 నాడు, అరెస్ట్ చేసినందుకు గాను ఈ మేరకు ప్రెస్ నోట్ విడుదల చేశారు
18.04.2026 నాడు రాత్రి 10 గంటల సమయంలో హరిత గెస్ట్ హౌస్ పక్కన, ఒంటిమిట్ట దళితవాడకు సంబంధించినటువంటి హర్షవర్ధన్ పై, కింద తెలిపినటువంటి నిందితులు మరియు కొందరు కలిసి క్రికెట్ బ్యాట్లతో దాడి చేసి కులం పేరుతో తిట్టినందుకు గాను కేసు రిజిస్టర్ చేయడమైనది.

**ముద్దాయిల వివరాలు:**
కట్టా మల్లికార్జున వయసు: 40 సంవత్సరాలు తండ్రి: లేట్. సుబ్బరాయుడు, కులం: బలిజ, వృత్తి: డ్రైవర్, నివాసం: రాజ కాలనీ, చిన్న కొత్తపల్లి గ్రామం ఒంటిమిట్ట మండలం. (A1).
పూల కిరణ్ కుమార్ ఏ చింటూ, వయసు: 19 సం, తండ్రి: వెంకటరమణ ఏ రామయ్య ఏ జింకోడు, కులం: బలిజ, వృత్తి: వ్యవసాయం, నివాసం: రామాలయం దగ్గర పెద్దకొత్తపల్లి గ్రామం, ఒంటిమిట్ట మండలం. (A2)
కట్టా బాలకృష్ణ, వయసు: 43 సం, s/o K. వెంకటసుబ్బయ్య, కులం: బలిజ, వృత్తి: డ్రైవరు, నివాసం: రామాలయం వీధి, చిన్న కొత్తపల్లి గ్రామం, ఒంటిమిట్ట మండలం. (A6)
పైన తెలిపిన ముద్దాయిలని ర కడప ఎస్ పి నిచికేతన్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, నేరం జరిగిన రోజు నుండి స్పెషల్ టీం ని ఏర్పాటు చేసి, వివిధ ప్రాంతాలలో తిరిగి, రాజంపేట ఎస్ డి పి ఓ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ అయిన నేను, ఒంటిమిట్ట సీఐ , ఒంటిమిట్ట ఎస్సై మరియు సిబ్బంది కలిసి ఈ దినం అనగా 25.04.2026 వ తేదీ ఉదయం రాబడిన సమాచారం మేరకు పైన తెలిపిన ముగ్గురు ముద్దాయిలను ఉదయం 11.30 ఏ ఎం గంటలకు ఒంటిమిట్ట పరిధిలోని సాలబాద్ క్రాస్ వద్ద అరెస్ట్ చేయడమైనది. నిందితుల అరెస్ట్ లో ప్రతిభ చూపించిన ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు మరియు సిబ్బందిని ప్రశంసించడం అయినది.

# నిశ్శబ్దంగా వేకువజాము.. అకస్మాత్తుగా పోలీసుల రాక.. గుర్రంకొండలో 'వజ్రప్రహార్' ఆపరేషన్!"

**జనసముద్రం న్యూస్, మదనపల్లి / గుర్రంకొండ, ఏప్రిల్ 25:**
ప్రజలకు భద్రత కల్పించడమే ధ్యేయంగా అన్నమయ్య జిల్లా పోలీసులు సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. నేడు తెల్లవారుజామున.. ఊరంతా ప్రశాంతంగా నిద్రిస్తున్న వేళ, గుర్రంకొండ పట్టణంలోని ఇందిరమ్మ, జగనన్న కాలనీల్లో ఒక్కసారిగా పోలీసుల సందడి మొదలైంది. ఇది కేవలం తనిఖీ కాదు, కాలనీలను నేర రహితంగా మార్చేందుకు చేపట్టిన "ఆపరేషన్ వజ్రప్రహార్".

**ఏం జరిగింది?**
అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రాయచోటి డీఎస్పీ శ్రీ ఎం.అర్. కృష్ణ మోహన్ గారి నాయకత్వంలో, పోలీసులు వ్యూహాత్మకంగా రంగంలోకి దిగారు. ఉదయం 4 గంటలకే సుమారు 65 మంది పోలీసు అధికారులు, సిబ్బంది కాలనీల్లో అడుగుపెట్టారు. అధునాతన 'ఈగల్ టీమ్' డ్రోన్ కెమెరాలు గగనతలం నుండి కాలనీల ప్రతి అంగుళాన్ని పర్యవేక్షించాయి. ఆకాశం నుండి పోలీసుల నిఘా ఉండటంతో, అసాంఘిక శక్తులు ఎటు వెళ్లినా తప్పించుకోలేని పరిస్థితి ఏర్పడింది.

**ప్రజలతో మమేకమైన పోలీసులు..**
ఇది కేవలం సోదాల కోసం చేసిన ఆపరేషన్ కాదు, ప్రజల భద్రత చేసిన ప్రయత్నం. దాదాపు 1350





మంది కాలనీ వాసులతో పోలీసులు ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా కొత్తవారు వస్తే వెంటనే పోలీసులకుతెలియజేయాలనిఅవగాహనకల్పించారు. సరైన పత్రాలు లేని 22 బైకులు, 6 ఆటోలు, ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, చట్టం అందరికీ సమానమేనని మరోసారి నిరూపించారు.

**నేరగాళ్లకు గట్టి హెచ్చరిక..**
మాదక ద్రవ్యాల వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లే పాత నేరస్తుల ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచామని డీఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణ మోహన్ గారు స్పష్టం చేశారు. "మీరు తప్పు చేస్తే, చట్టం తన పని తాను చేసుకుపోతుంది. పీడీ యాక్ట్, పి.ఐ.టి. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ వంటి కఠిన చట్టాల ద్వారా నేరగాళ్లను కటకటాల్లోకి పంపుతాం" అని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు.
ఈ ఆపరేషన్ లో శ్రీ బి. రాఘవ రెడ్డి,సీఐ, వాయల్పాడు సర్కిల్, శ్రీ లక్ష్మన్న, సీఐ, కలకడ సర్కిల్, శ్రీ అనిల్ కుమార్, సీఐ, కలికిరి, శ్రీ డి. రవీంద్రబాబు, ఎస్ఐ, గుర్రంకొండ, శ్రీ రామాంజనేయులు, ఎస్ఐ, కలకడ, శ్రీ వి. సుధాకర్, ఎస్ఐ, చిన్నమండ్యం, శ్రీ సి. తిప్పేస్వామి, ఎస్ఐ, వాయల్పాడు, శ్రీ పి.వి. రమణ, ఎస్ఐ, కలికిరి, వీరితో పాటు వివిధ స్టేషన్లకు చెందిన పోలీస్ సిబ్బంది ఈ ఆపరేషన్లో పాల్గొన్నారు.
శాంతియుత సమాజం కోసం, అసాంఘిక శక్తులపై అన్నమయ్య జిల్లా పోలీసులు చేస్తున్న ఈ "వజ్రప్రహార్" నిరంతరం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని ఎస్పీ గారి కార్యాలయం ప్రకటించింది.

# రహదారి భద్రతకు పోలీస్ 'కవచం': ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- తగ్గిన మరణాల సంఖ్య: గతేడాది 238.. ఈ ఏడాది 173కి తగ్గుదల..
- బ్లాక్ స్పాట్ల వద్ద 'ప్రమాద వాహనాల' ప్రదర్శన.. వాహనదారుల్లో చైతన్యం..
- నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు రక్షణ: జిల్లా కలెక్టర్..
- అతివేగం, హెల్మెట్ లేకపోవడం వంటి కారణాల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి: జిల్లా ఎస్పీ..



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఏప్రిల్ 25:**
అన్నమయ్య జిల్లాలో రహదారి ప్రమాదాలను అరికట్టి, వాహనదారుల ప్రాణాలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. గత గణాంకాలను పరిశీలిస్తే, పోలీసుల నిరంతర నిఘా మరియు క్షేత్రస్థాయి చర్యల వల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. సెప్టెంబర్ 2024 నుంచి ఏప్రిల్ 2025 వరకు 238 మంది మరణించగా, సెప్టెంబర్ 2025 నుంచి ఇప్పటివరకు ఆ సంఖ్య 173కి తగ్గింది.
అవగాహనతోనే అడ్డుకట్ట: వినూత్న కార్యక్రమాలు.. ప్రజల్లో మార్పు తీసుకువచ్చేందుకు ఎస్పీ గారి పర్యవేక్షణలో పోలీసులు వినూత్న పద్ధతులను అనుసరిస్తున్నారు.

**ప్రమాద వాహనాల ప్రదర్శన:**
అత్యధిక ప్రమాదాలు జరిగే 'బ్లాక్ స్పాట్ల' వద్ద ప్రమాదానికి గురైన వాహనాలను ప్రదర్శించడం ద్వారా డ్రైవర్లను అప్రమత్తం చేస్తున్నారు.

**స్టాప్, వాష్ & గో:**
సుదూర ప్రయాణాలు చేసే డ్రైవర్ల అలసటను తగ్గించేందుకు రాత్రి సమయాల్లో వారిని ఆపి, ముఖం కడుక్కునేలా చేసి, టీ అందించి పంపే కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది.

**బ్లాక్ స్పాట్ల గుర్తింపు:**
జిల్లాలోని ప్రధాన బ్లాక్ స్పాట్లలో కొన్నిచోట్ల అవసరమైన ఏర్పాట్లు చేసి సమస్యలను పరిష్కరించారు. అలాగే అన్ని చోట్ల రంబుల్ స్ట్రిప్స్, బ్లింకర్లు, ఏర్పాటు చేయాలని సంబంధిత

**ముందడుగు:** ప్రతిపాదిత భద్రతా చర్యలు..
మదనపల్లి పట్టణంతో పాటు జిల్లావ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణకు మరిన్ని సంస్కరణలు చేపట్టనున్నారు.
**1. ట్రామా సెంటర్:** సిటిఎం వద్ద ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందేలా ట్రామా సెంటర్ ఏర్పాటు కు పరిశీలన చేయమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
**2. మౌలిక వసతులు:** జాతీయ రహదారులకు అనుసంధానమయ్యే రోడ్లపై కొత్తగా స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, గుంతల మూసివేత, మెరుగైన వీధి దీపాల ఏర్పాటు.
**3. సాంకేతిక నిఘా:** మదనపల్లి పట్టణంలో 15 ట్రాఫిక్ సిగ్నళ్లు, స్పీడ్ డిటెక్షన్ కెమెరాలు, జీబ్రా క్రాసింగ్‌ల ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రాథమిక పరిశీలన చేసి వివరాలు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు.
**4. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ:** భారీ వాహనాల రాకపోకలపై నిర్దిష్ట సమయ నియంత్రణ, ప్రైవేట్ బస్సుల నియంత్రణ, కొత్తగా ఆటో స్టాండ్ల కేటాయింపు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ.. "ట్రాఫిక్ నియమాలను పాటించడం కొంత కష్టంగా అనిపించినప్పటికీ, అవి మన ప్రాణాలను కాపాడే కవచాలని గుర్తుంచుకోవాలి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నిబంధనలు పాటిస్తేనే క్షేమంగా ఇంటికి చేరుకుంటారని" జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ గారు పిలుపునిచ్చారు.
జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ: "మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, హెల్మెట్ లేకపోవడం వంటి కారణాల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ముఖ్యంగా వేసవి సెలవుల సందర్భంగా మైనర్లకు వాహనాలు ఇస్తే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాహనాలు ఇచ్చినటువంటి వాహన యజమాని/ తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం మీ భద్రత కోసం శ్రమిస్తోంది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి ప్రాణాన్ని కాపాడే వరకు మా ప్రయత్నం కొనసాగుతుంది." అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి గారు, మదనపల్లి డిఎస్పీ శ్రీమతి బి. పావని గారు, రాయచోటి మదనపల్లి ట్రాపిక్ సీఐలు. కుళాయప్ప, గురునాథ్, డిటిఆర్ బి. ఎస్ఐ రమేష్ బాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.
ప్రజలందరూ పోలీసుల సూచనలను పాటిస్తూ, అన్నమయ్య జిల్లాను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలని పోలీసు శాఖ కోరుతోంది.

# కలికిరి టోల్ గేట్ సిబ్బందిపై టిడిపి ఎమ్మెల్యే దాడి







**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 25 ఏప్రిల్ :-**
వాల్మీకిపురం మండలం, గండబోయినపల్లె టోల్ గేట్ సిబ్బందిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అతని అనుచరులు దాడిచేసారు. టోల్ ప్లాజా వద్ద పనిచేస్తున్న మహిళ సిబ్బందిని మరియు మేనేజర్ రవి ఈడుచుకెళ్లి మరి దాడి చేసారు.
మహిళ అని చూడకుండా మహిళలను కూడా జుట్టు పట్టుకొని కొట్టుకుంటూ వెళ్లిన ఎమ్మెల్యే అనుచరులు. అధికారంలో ఉండే ఎమ్మెల్యే బండిని ఆపుతారా అంటూ..అక్కడ పనిచేసే శ్రీలత పై ఎమ్మెల్యే ముందరే జుట్టుపట్టి ఈడుచుకుంటూ కొట్టి గాయపరిచారు.
మేనేజర్ రవిని కొట్టి లాక్కొని కారులో ఎత్తుకెళ్ళిన ఎమ్మెల్యే అనుచరులు. ఎక్కడికి తీసుకెళ్లారో తెలియాల్సి ఉంది.

# గాజుల నాగవేణి పార్థివ దేహానికి నివాళులర్పించిన యనమల మదన్ మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25**
లక్కి రెడ్డిపల్లి టౌన్ కృష్ణమూర్తి కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త గాజుల నిరంజన్ భార్య గాజుల నాగవేణి (25)అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ నివాళులు అర్పించిన వారిలో ప్రసాద్, యనమల విశ్వనాథ, డీలర్ అన్వర్ సాదత్,



చింతకుంటపల్లి బాబు, రిజ్వాన్, వలి తదితరులు ఉన్నారు

# దిగువ వడ్డేపల్లి లో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన మంత్రిమండిపల్లి





**అక్కిరెడ్డిపల్లి జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 25**
కుర్నూతల గ్రామం దిగువ వడ్డేపల్లెలోని ప్రజలు గత కొన్ని రోజులుగా త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న సమయంలో సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వారి ఆదేశంతో మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ చొరవ తీసుకొని మూతపడిన బోరును రిపేరు చేయించి రీఓపెనింగ్ చేసి ప్రజల దాహార్తి తీర్చడం జరిగింది. గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ... మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ గకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది
అనంతరం టిడిపి కార్యకర్త ఆవుల కుంట రమణ గత కొన్ని రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ జరిగి కాలికి స్వల్ప గాయాలు తగలడంతో డాక్టర్ సలహా మేరకు బెడ్ రెస్ట్ తీసుకుంటున్న రమణ ని పరామర్శించిన మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ ఈ కార్యక్రమంలో మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేంద్ర రెడ్డి,బూత్ కన్వీనర్ వేముల మల్లికార్జున, గ్రామ అధ్యక్షుడు గన్మెన్ రాజు, సర్పంచ్ వేముల వెంకట రమణ, బూత్ కో కన్వీనర్ ఓబుల్ రెడ్డి, నాగేశ్వర, , బాలకృష్ణ, మోహన, నలంద school రమణ, రెడ్డియా, ప్రసాద్, రమణ,యోగంజి, రమణ, శ్రీను, సచివాలియ సిబ్బంది తదితరులు ఉన్నారు

# మహాభారత యజ్ఞం నందు కురుపాండవుల జననం



**రామాపురం. జనసముద్రం న్యూస్, ఏప్రిల్.25**
అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం నందు జరుగుతున్నటువంటి మహాభారత యజ్ఞ కార్యక్రమంలో
ఈరోజు జరిగినటువంటి కథ కురుపాండవులు.జననం. అనగా కౌరవులు. పాండవులు జననంహరికథ భాగవతారని శారద హరికథ రూపంలోమహాభారత యజ్ఞానికి వచ్చినటువంటి భక్తాదులకు వివరించారు
మహాభారతం విన్నవారికి ఎంతో పుణ్య కాలం వస్తుందని అన్నారు ఈరోజు నాలుగవ రోజు ఇంకను 11 రోజులు మహాభారతం జరుగుతుందని కావున ప్రజలు పాల్గొని మహా యజ్ఞాన్ని జయప్రదం చేయవలెనని ఆమె కోరారు
ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం . నిర్వహించినటువంటి వారు. కీర్తిశేషులు. అయోధ్య పురం బాలకృష్ణారెడ్డి. వారి సతీమణి. రాములమ్మ. వారి జ్ఞాపకార్థం.మద్దిలేవుల పద్మావతి అమ్మ. మరియు వారి కుమారులు. మద్దిరేవుల. రమేష్ రెడ్డి. రవికుమార్ రెడ్డి. జగన్మోహన్ రెడ్డి. వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి. ఆగ్రో వెంకట్ రెడ్డి. రామాపురం మండల టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి. సహదేవ రెడ్డి. భవనం వెంకట్రామిరెడ్డి.అన్నయ్య. బాబు.. అయోధ్య పురం చెన్ రెడ్డి. దామోదర్ నాయుడు. భక్తవత్సల రెడ్డి. బాబుల్ రెడ్డి. జీవీ రమణ. చాంద్ భాషా. మహేష్ రాజు. రామచంద్ర. మహేష్. మరియు భక్తాదులు పాల్గొన్నారు

# ఫిలింనగర్‌లో అదుపుతప్పిన బెంజ్ కారు.. బోల్తా పడిన వైనం

**జనసముద్రం న్యూస్ 25 ఏప్రిల్, 2026**
హైదరాబాద్: నగరంలోని ఫిలింనగర్ పరిధిలో ఈరోజు ఒక ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న ఒక విలాసవంతమైన బెంజ్ కారు అదుపుతప్పి రహదారిపై బోల్తా పడింది.

**ఘటన వివరాలు:**
అతి వేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. ప్రయాణ మార్గంలో నియంత్రణ కోల్పోయిన కారు ఒక్కసారిగా పల్టీలు కొట్టి రోడ్డు పక్కన పడిపోయింది. ఈ ప్రమాద ధాటికి కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది.

**సహాయక చర్యలు:**
ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి కారులో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. సమాచారం అందుకున్న రక్షక భట నిలయ అధికారులు వెంటనే



సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం దగ్గరలోని వైద్యశాలకు తరలించారు.
ప్రమాద సమయంలో రహదారిపై ఇతర వాహనాలు లేకపోవడంతో పెద్ద ముప్పు తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram